www.vishalabharati.com
epaper:vishalabharati.com

1 ANNIVERSARY

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:09, ఆదివారం, 29.10. 2023





## ఆఫీస్ స్పేస్‌లో మనమే రారాజు

- అన్ని మెట్రో నగరాల కంటే హైదరాబాద్‌కు పుష్కళమైన అవకాశాలు
- అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులతో పెరుగుతున్న డిమాండ్
- రానున్న రోజుల్లో ఆఫీస్ స్పేస్‌లో అగ్రస్థానానికి చేరనున్న సిటీ మార్కెట్

..మిగతా 3 లో



# దేశానికి తెలంగాణ దిక్సూచి..

- సీఎం కేసీఆర్‌పైనే ప్రజలకు నమ్మకం
- అభివృద్ధిలో తెలంగాణ అగ్రగామి
- సంపద సృష్టికే అప్పులు
- అభివృద్ధి, సంక్షేమంలో సమతుల్యం
- 400 శాతం పెరిగిన ఐటీ ఎగుమతులు
- లక్ష 32 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం
- అర్రాజ్ పాటలా విపక్షాల హామీలు
- 'మీట్ ది ప్రెస్'లో మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,విశాల భారతి:**

భారత దేశానికి తెలంగాణ దిక్సూచి అయిందని మంత్రి కేటీఆర్ అన్నారు. తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ పాలన సాధించిన ఘనత ఇదన్నారు. రాష్ట్రంలో సమగ్ర, సమతుల్య, సమ్మిళిత, సమీకృత అభివృద్ధి కొనసాగుతున్నదని వెల్లడించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్'లో మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు మంత్రి కేటీఆర్ సమాధానమిచ్చారు. 2014లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.లక్షా 14 వేలుగా ఉందని, ప్రస్తుతం అది రూ.3లక్షల 17 వేలకు పెరిగిందన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు ఎలాంటి వివక్ష, కులమత భేదాలు లేకుండా జీవిస్తున్నారని చెప్పారు. అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉందని చెప్పారు.

రాష్ట్రాన్ని అప్పులపాటు చేశారన్న ఆరోపణలు సరికాదన్నారు. అప్పులు చేసిన నిధులు సంపద సృష్టికి ఉపయోగిస్తున్నామని చెప్పారు. రుణాలు మొత్తం సాగునీటి రంగం, మిషన్ భగీరథకు వినియోగించామన్నారు. విద్యుత్ రంగంలో సంస్కరణల కోసం రుణాలు తెచ్చారని, దీంతో స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచామన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో సమతుల్యం సాధించామని తెలిపారు. అటు పల్లెలు, ఇటు పట్టణాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి జాతీయ అవార్డుల్లో తెలంగాణకే సింహభాగం దక్కాయని చెప్పారు. 7.7 శాతం గ్రీన్ కవర్ పెంచడం

..మిగతా 2 లో



# సోనియా రుణం తీర్చుకోవాలి

**తెలంగాణ ఇచ్చిన సోనియా రుణం తీర్చుకోవాలని కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పిలుపునిచ్చారు. శనివారం తాండురు, పరిగి జనసభల్లో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో కలిసి ముఖ్య అథితిగా పాల్గొన్నారు. అనంతరం చేవెళ్లలో నిర్వహించిన పాదయాత్రలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ఐదేళ్ల క్రితం సిద్దిరామయ్య ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సమయంలో అనేక సమస్యల పరిష్కారాని పునుకున్నామన్నారు. నేను ఈ రోజు ఎంతో ప్రేమతో ఎంతో ఆత్మవిశ్వసంతో వచ్చానన్నారు. పదేళ్ల క్రితం డిసెంబర్9న సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తున్నట్లు ప్రకటించారు. మాట నిలబెట్టుకున్నారన్నారు. ఇప్పుడు సోనియగాంధీ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని, ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్‌ను ఆధరించాలని కోరారు. కాంగ్రెస్ చరిత్ర దేశ చరిత్ర, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలు అధికారంలోకి వచ్చినట్లేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ బలమే కార్యకర్తలు, ప్రజలు ఈ సారి అవకాశం ఇస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు.**

- గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చని కేసీఆర్
- కర్ణాటకలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం
- కేసీఆర్, కేటీఆర్ చెప్పిన టైంకి బస్సు పెడతా
- మేమిచ్చిన స్కీమ్స్ అమలు అవుతున్నాయో లేదో చూద్దాం రా..
- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- భీం భరత్‌ను 50వేల మెజార్టీతో గెలిపించాలి
- కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

**చేవెళ్ల, విశాల భారతి:**

పదేళ్ల క్రితంఅధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ ఇచ్చిన హామిల్లో ఎన్ని అమలు చేశారని ప్రశ్నించారు. కర్నాటకలో అధికారంలో వచ్చిన కొద్ది సమయంలోనే అన్ని హామీలు అమలు చేశామన్నారు. కర్నాటకలో మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలోను మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయణం కల్పిస్తామన్నారు. సోనియా గాంధీ జన్మదినం, తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేసిన రోజైన డీసెంబర్ 9వతేదీన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీర బోతుందనీ ధీమా వ్యక్తం చేశారు. అదే రోజు ఆరు గ్యారంటి స్కీముల అమలు ప్రారంభిస్తామని ప్రకటించారు. ప్రధాని మోదీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దేశంలోనే అవినీతి ప్రభుత్వంగా విమర్శిస్తారు. కానీ, బీజేపీ కేసీఆర్‌కు బీటీమ్‌గా పనిచేస్తుందని మండిపడ్డారు. ఇక్కడ బీఆర్ ఎస్ నేతలు కర్నాటకలో కరెంట్ కోతలు ఉన్నాయని విమర్శిస్తున్నారు కానీ, ఐదేళ్ల కింద తాను విద్యుత్‌శాఖ మంత్రిగా ఉన్నప్పుడు పదివేల మేగా వాట్లు ఉన్న విద్యుతును 23వేల మెగావాట్లకు తీసుకువచ్చానని స్పష్టం చేశారు. కేసీఆర కేటీఆర్ మీ మంత్రులకు తాను ఒక బస్సు అరెంజ్ రేస్తానని, తాండురూ నుంచి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్నాటక వెళ్లి చూస్తే తాను ఇచ్చిన హామీలు అమవులు అవుతున్నాయో లేదు తెలస్తాయని వారు అన్నారు. ఎప్పుడు టైమ్ ఇస్తావో చెప్పు నేను తీసుకెళ్లిచూస్తానని సవాలు

..మిగతా 2 లో



# నేను నిజాయితీగా సంపాదించా

- అదే డబ్బుతో రాజకీయం చేస్తున్నా
- కేసీఆర్ కు రూ. కోట్ల రూపాయల డబ్బు ఎక్కడిది?
- కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**విశాలభారతి, హైదరాబాద్:**

'నేను నిజాయతీగా సంపాదించి రాజకీయాల్లో ఖర్చు చేస్తున్నా.. మీరు ఏ వ్యాపారం చేసి సంపాదించారో చెప్పాలి' అని కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కోఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం పాలేరు సభలో సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై పొంగులేటి ఘాటు విమర్శలు చేశారు. ఖమ్మం సంజీవరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ...

ముఖ్యమంత్రి కేసీఆర్.. రాష్ట్ర ప్రజలను మాయమాటలతో మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యం అనే పదాన్ని ఉచ్చరించడానికీ సీఎంకు నైతిక హక్కు లేదన్నారు. డబ్బుల మూటలతో వస్తున్నారని సీఎం కేసీఆర్ తనపై పరోక్ష ఆరోపణలు చేశారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని గత పదేళ్ల కాలంలో అన్ని విధాలుగా దోచుకొని.. ఆ డబ్బుతో మదమెక్కి దేశంలో అన్ని రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. అలాంటి వ్యక్తి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం సిగ్గు చేటన్నారు. తాను వ్యాపారం చేసి ప్రభుత్వానికి పన్ను కట్టి నిజాయతీగా సంపాదించి రాజకీయాల్లో ఖర్చు చేస్తున్నానని.. కేసీఆర్ కుటుంబం ఏ వ్యాపారం చేసి రూ.లక్ష కోట్లు సంపాదించారో చెప్పాలని సవాల్ విసిరారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు సిద్ధమయ్యారని.. గెలిచిన తర్వాత విచారణ జరిపి తిన్న డబ్బు అంతా కక్కిస్తామని అన్నారు.

ఇప్పుడు తెలంగాణలోనూ కాంగ్రెస్ దూసుకెళ్తుంటే.. ఇప్పటి వరకు నింపుకున్న జేబులను బీఆర్ఎస్ వాళ్లు ఇప్పుడు దులుపుతున్నారని

..మిగతా 2 లో

# తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీ..

- టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ వెల్లడి
- రాజమండ్రి జైలులో చంద్రబాబుతో ములాఖత్
- తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తుందని ప్రకటన
- ఆదివారం నారా లోకేష్‌తో కీలక సమావేశం
- పార్టీ మారుతున్నట్టు జరుగుతున్న ప్రచారం ఉత్తదే
- తనకు ఏ పార్టీ నుంచి పిలుపు రాలేదని క్లారిటీ



**విశాల భారతి,హైదరాబాద్:**

తెలంగాణలో ఎన్నికలు ముంచుకొస్తున్నా కొద్ది రాజకీయ సమీకరణాలు ఎప్పటికప్పుడు మారిపోతున్నాయి. ఇప్పటికే పార్టీలన్ని తమ అభ్యర్థులను బరిలోకి దించి.. ప్రచారం కూడా ప్రారంభించేశాయి. కానీ.. తెలంగాణ టీడీపీ పరిస్థితి మాత్రం ఇంకా ఎటూ తేలట్లేదు. అయితే, తాజాగా తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ క్లారిటీ ఇచ్చారు. అయితే.. ఎన్ని సీట్లలో పోటీ ఉంటుంది.. వేరే పార్టీలతో పొత్తు ఉంటుందా లేదా అన్నది మాత్రం ఆదివారం నారా లోకేష్‌తో భేటీ అయిన తర్వాత పూర్తి స్పష్టత వస్తుందని చెప్పుకొచ్చారు. చంద్రబాబుతో ములాఖత్ తర్వాత మీడియాతో మాట్లాడిన కాసాని.. కీలక వ్యాఖ్యలు చేశారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుతో ములాఖత్ అయిన కాసాని జ్ఞానేశ్వర్.. తెలంగాణ ఎన్నికలపై చర్చించినట్టు తెలిపారు. తెలంగాణలో టీడీపీ బ్రహ్మాండంగా పోటీ చేస్తుందని.. వీలైనన్ని ఎక్కువ స్థానాల నుంచి బరిలో దిగుతామని కాసాని చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకైతే 119 స్థానాల నుంచి పోటీ

..మిగతా 2 లో



# కేసీఆర్ అంటేనే ఒక నమ్మకం..

- గ్రామపంచాయతీలుగా తండాలు, గూడేలు
- భూమిలేని పేదలకు రూ.5లక్షల బీమా
- కేసీఆర్ హయాంలో అభివృద్ధి ఖిల్లాగా ఆదిలాబాద్
- బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీష్ రావు

..మిగతా 2 లో

# బీసీలంటే ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారు..

- దళిత ముఖ్యమంత్రిపై కేసీఆర్ మాట తప్పారు
- ప్రజలు బీజేపీకి ఒక్క అవకాశమివ్వాలి
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్
- కేసీఆర్ కు బీసీలంటే చిన్నచూపు
- రాజ్యాధికారం కోసం బీసీ సమాజం ఉండాలి
- ఈటల రాజేందర్

..మిగతా 2 లో





## బీసీలకు ఎవరూ పెద్దపీట వేయలే..

- ఉమ్మడి రాష్ట్రంలోనూ ఆ దాఖలాల్లేవు
- బీసీ సీఎంతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL PAGE
www.vishalabharati.com
epaper:vishalabharati.com
1 ANNIVERSARY
vishalabharathi Telugu Daily

ఆదివారం,
29.10. 2023
హైదరాబాద్

# దేశానికి తెలంగాణ దిక్సూచి..

**మొదటిపేజీ తరువాయి**

దేశంలోనే అద్భుతమన్ని వెల్లడించారు. ఐటీ రంగంలో బెంగళూరును హైదరాబాద్ దాటేసిందని చెప్పారు. ఐటీ ఎగుమతులు 400 శాతం పెరిగాయని తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. దేశానికి అన్నపూర్ణగా ఎదిగిందని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చింది శూన్యమని విమర్శించారు.

తెలంగాణ ఆకాంక్షను దశాబ్దాల పాటు కాంగ్రెస్ అణచివేసిందని ఆరోపించారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తామని హామీ ఇచ్చిన సోనియా మోసం చేశారని, దీంతో వందల మంది బలిదానాలు చేసుకున్నారని మండిపడ్డారు. సోనియా గాంధీని బలిదేవత అన్నది రేవంత్ రెడ్డేనని గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన పాపానికి తెలంగాణ 58 ఏండ్లు బాధపడిందన్నారు.

కాంగ్రెస్ పదేండ్ల పాలనలో తెలంగాణలో ఏడాదికి వెయ్యి ఉద్యోగాలు మాత్రమే వచ్చాయని విమర్శించారు. తాము తొమ్మిదిన్నరేండ్లలో లక్ష 32 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. మరో 90 వేల ఉద్యోగ నియామకాలు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. ఉమ్మడి ఏపీలో తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదని, ఇప్పుడు 33 జిల్లాల్లో వైద్య కళాశాలలు ఉన్నాయని చెప్పారు. ఒకప్పుడు మైగ్రేషన్‌కు కేరాఫ్‌గా ఉన్న పాలమూరు ఇప్పుడు ఇరిగేషన్‌కు కేరాఫ్‌గా మారిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం రూపుమాపిందని చెప్పారు.

కాంగ్రెస్, బీజేపీలకు అభివృద్ధిపై విజన్ లేదని విమర్శించారు. అధికారం కోసం అర్రాజ్ పాటలా హామీలు గుప్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలవారికి పథకాలు అమలు చేస్తున్న సీఎం కేసీఆర్‌పైనే ప్రజలకు నమ్మకమున్నదని స్పష్టం చేశారు. మోదీ ఇస్తానన్న ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పేదల ఖాతాలో వేస్తానన్న రూ.15 లక్షలు ఎక్కడపోయాయని నిలదీశారు. తాము చేసిన పనులు చెప్పుకొని మూడోసారి ఎన్నికలకు వెళ్తున్నామన్నారు. అభివృద్ధికి ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నామని స్పష్టం చేశారు. ప్రతీకార రాజకీయాలు చేస్తే రేవంత్ ఇప్పటికీ జైల్లోనే ఉండేవాడని చెప్పారు. ముస్లిం మైనార్టీలకు దేశంలోని ఏ రాష్ట్రంలో లేనంత బడ్జెట్ తెలంగాణలోనే ఉందని వెల్లడించారు. కాంగ్రెస్‌కు ప్రజలు 55 ఏండ్లపాటు అవకాశం ఇచ్చారని చెప్పారు. కేంద్రంలో బీజేపీకి ప్రజలు పదేండ్లు అవకాశం ఇచ్చారని చెప్పారు. ఇరుపార్టీలకు ఏండ్ల తరబడి అవకాశం ఇచ్చినా అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. అభివృద్ధి ఆధారంగా తాము ఓట్లు అడుగుతున్నామని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కర్ణాటకను మోడల్‌గా చూపిస్తున్నారని, అక్కడ 5 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదన్నారు. కన్నడ రైతులు ఇక్కడికి వచ్చి ఆందోళన చేస్తున్నారని చెప్పారు.గత ఎన్నికల్లో బీజేపీ 105 సీట్లలో డిపాజిట్లు కోల్పోయిందని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో కూడా 110 స్థానాల్లో ఆ పార్టీకి డిపాజిట్లు రావని స్పష్టం చేశారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు డిమాండ్ ఎప్పటినుంచో ఉందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీ జనగణన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్ మెట్రోను పూర్తి చేసిందే తామని చెప్పారు. మైనార్టీల సంక్షేమానికి అధిక కేటాయింపులు చేశామన్నారు. కేంద్రానికి రూపాయి కడితే 46 పైసలు చెల్లిస్తున్నారని విమర్శించారు. తాము ప్రజలకు ప్రగతి నివేదికలు సమర్పిస్తున్నామని కేటీఆర్ చెప్పారు.

# నేను నిజాయితీగా సంపాదించా


**మొదటిపేజీ తరువాయి**

విమర్శించారు. బీఆర్ఎస్ ఎన్నితప్పుడు ప్రచారాలు చేసినా.. కోట్ల రూపాయలను కుమ్మరించినా.. తెలంగాణ ప్రజలు బీజేపీ, బీఆర్ఎస్ తోడు దొంగలను దుమ్ము దులపడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సునామీ చూసి.. సీఎం కేసీఆర్ ఏం చేయాలో అర్థం కాక, ఇప్పుడు కోట్లాది రూపాయలు పెట్టి ఫేక్ ప్రచారాలకు దిగారని ఆరోపించారు. నిన్న మొన్నటి వరకు కర్ణాటకలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ మిత్ర పార్టీ బీజేపీ 40 శాతం కమీషన్లతో రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించిందని ధ్వజమెత్తారు. అలాంటి పరిస్థితుల్లో అధికారం చేపట్టిన కాంగ్రెస్.. వంద రోజుల్లోపే ఇచ్చిన గ్యారంటీలను అమలు చేసి, రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి వైపు నడిపిస్తున్నట్లు పొంగులేటి వివరించారు.

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను చూసి కేసీఆర్ కు చలి జ్వరం పట్టుకుంటే.. మంత్రి కేటీఆర్ ఏమో పూర్తిగా మతి తప్పినట్టుగా మాట్లాడుతున్నారని పొంగులేటి ఎద్దేవా చేశారు. నిండా అవినీతిలో మునిగి, నిద్రలో కూడా కమీషన్ల గురించే కలవరించే మీరా కాంగ్రెస్ గురించి మాట్లాడేదంటూ ప్రశ్నించారు. పొరుగు రాష్ట్రంపై గాలి మాటలను కాసేపు పక్కనబెట్టి, తెలంగాణలో కల్వకుంట్ల స్కామ్‌ల గురించి చెప్పాలన్నారు.

దళిత బంధులో 30 శాతం కమీషన్లు దండుకుంటున్నామని.. స్వయంగా కేసీఆర్ ఒప్పుకున్న సంగతి గుర్తు చేశారు. పార్టీతెలంగాణలో ఎన్ని ప్రభుత్వ భూములను అమ్ముకున్నారో, ఎన్ని ఎకరాలను తమ రియల్ ఎస్టేట్ మాఫియాకు కట్టబెట్టారో.. ఎంత మంది తమ బినామీ బిల్డర్లతో హైదరాబాద్ మాఫియా సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నారో.. ఎన్ని లక్షల చదరపు అడుగుల స్థలాలు తమ మాఫియా కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయో.. అన్నీ 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. లెక్కలతో సహా తేలుస్తామన్నారు. కాంగ్రెస్ అడ్డుకోవడం బీఆర్ఎస్ వల్ల కాదని పొంగులేటి విమర్శించారు.





# సోనియా రుణం తీర్చుకోవాలి

**మొదటిపేజీ తరువాయి**

విసిరారు. తెలంగాణ అధికారంలో వస్తే మహాలక్ష్మి కింద మహిళలకు రూ. 2500, గృహ లక్ష్మి కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రూ. 500లకే సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చారు. వృద్ధులకు ఇప్పుడున్నరూ. 2 వేల పెంచన్ని రూ. 4 వేలకు పెంచుతామని బరోసా ఇచ్చారు. రైతుబరోసా కింద ఏటా ఎకరానికి రూ. 15వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు వరిదాన్యంపై ఎకరానికి రూ. 500ల బోనస్ ఇస్తామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇస్తామని చెప్పారు. విద్యాబరోసా కింద రూ, 5 లక్షల విలువతో కార్డులు ఇస్తామన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అమలు చేయబోతున్న 5 గ్యారంటీ పథకాలు కార్నటక కన్నా గొప్పగా ఉన్నాయనా తేల్చి చెప్పారు. కాంగ్రెస్ సీఎం వాటిపైనే తొలి సంతకం పెడతారని ప్రకటించారు. తాండూరులో మనోహరెడ్డిని, చేవెల్లలో భీమ్ భారత్ ను, పరిగిలో రామ్మోహన్ రెడ్డిని 50 వేల మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

**ఒక్కసారి అవకాశం ఇవ్వండి**

**- భీంభరత్.**

చేవెళ్ల అభ్యర్థి పామెన భీంభరత్ మాట్లాడుతూ.. చేవెళ్లను ఎమ్మెల్యే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే రత్నం కలిసి పదిహేళ్లు పాలించిన నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్ విమర్శించారు. ఏగ్రామంలో చూసిన రోడ్లు బాగలేవని, డ్రైనేజీ వ్యవస్థ లేదని, మండిపడ్డారు. దోచుకోవడం, దాచుకోవడం తప్పా వారికి అభివృద్ధిపై చిత్తశుద్దిలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నాటకలో అధికారికంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఇప్పటికే నెరవేర్చారని తెలంగాణలో కచ్చితంగా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీలో అమలు చేయలేదని ఇప్పుడు ఎన్నికల కోసం కొత్త హామీలు తీసుకువచ్చారని విమర్శించారు. అధికూడా బీఆర్ఎస్ కార్యకర్తలకు తప్పా పేదలకు దక్కలేదని మండిపడ్డారు. తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు. ప్రతీ కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామనీ, పార్టీ గెలుపుకోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాత్, మధుసుధన్, వికారాబాద్, తాండురు, పరిగి, అభ్యర్థులు గడ్డంప్రసాద్, మనోహర్‌రెడ్డి, స్థానిక సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# బీసీలంటే ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారు..

**హైదరాబాద్,విశాల భారతి:**

బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే రాజకీయ పార్టీలు చూస్తున్నాయని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. బీసీ సామాజిక వర్గాలను గత పాలకులను పూర్తిగా విస్మరించారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. అమిత్ షా బీసీ ముఖ్యమంత్రి ప్రకటన చేయడంపై నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో లక్ష్మణ్, బీసీ నేతలంతా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బీఅర్ఎస్ కుటుంబ, అవినీతి పార్టీలని ఆయన విమర్శలు చేశారు. ఆ పార్టీల్లో బీసీలకు 20 స్థానాలు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. దేశ చరిత్రలో తొలిసారిగా దళిత మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘనత బీజేపీదన్నారు. అమిత్ షా ప్రకటన చరిత్రాత్మకమని, బీసీ సమాజం ఆలోచించాలని, బీజేపీకి ఒక్క సారి అవకాశం కల్పించాలన్నారు. బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించినందుకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ వర్గాల్లో పండుగ వాతావరణం నెలకొందని చెప్పారు. దళిత ముఖ్యమంత్రి హామీపై కేసీఆర్ మాట తప్పారని లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కేసీఆర్‌కు బీసీలంటే చిన్న చూపు అని బీజేపీ మండిపడ్డారు. దళిత జాతిని మోసం చేసిన మొట్టమొదటి వ్యక్తి కేసీఆర్ అని విమర్శలు గుప్పించారు. బీఅర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీసీ సమాజాన్ని మోసం చేశాయని ధ్వజమెత్తారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక్కసారి కూడా బీసీ ముఖ్యమంత్రి కాలేదని, బీజేపీ బీసీలకు రాజ్యాధికారం ఇస్తోందని అన్నారు. ఓట్ల కోసమే బీసీ సమాజం కాదని, రాజ్యాధికారం కోసం బీసీ సమాజం ఉండాలని ఈటల అన్నారు. మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఘాడీల పాలన నడుస్తోందని, ఏ ఆశయాల కోసం తెలంగాణ సాధించుకున్నామో ఆ ఆశయాలు నెరవేరలేదన్నారు. బీజేపీ అభ్యర్థి ఎవరని చూడకుండా ప్రజలు బీజేపీకి ఓట్లేయ్యాలని పిలుపునిచ్చారు.

# బీసీలకు ఎవరూ పెద్దపీట వేయలే..

- **ఉమ్మడి రాష్ట్రంలోనూ ఆ దాఖలాల్లేవు**
- **బీసీ సీఎంతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి**
- **బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్**

**తెలంగాణ బ్యూరో,విశాల భారతి:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ చరిత్రలో అధికారం చేపట్టిన ఏ పార్టీ కూడా ఇప్పటి వరకు బీసీలకు పెద్ద పీట వేసిన దాఖలాల్లేవని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ అభ్యర్థే ముఖ్యమంత్రి అవుతారంటూ అమిత్ షా చేసిన ప్రకటనపై బండి హర్షం వ్యక్తంచేశారు. ఏ పార్టీకి బీసీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించిన చరిత్ర లేదని ఆయన విమర్శలు చేశారు. అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తినే సీఎం చేస్తామంటూ హామీ ఇచ్చిన దాఖలాల్లేవన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రాన్ని పాలించిన పార్టీలు బీసీలకు ఎంతో అన్యాయం చేశాయని బండి విమర్శలు చేశారు. బీసీల్లోని సగం కులాలు నేటికీ చట్ట సభల్లో అడుగు పెట్టలేని దుస్థితి నెలకొందన్నారు. బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అయితే తెలంగాణ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే అవకాశముందని పేర్కొన్నారు. ఆకాశంలో సగభాగమైన మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి విపక్షాలన్నీ కుట్రలు చేస్తే, వాటిని ఛేదిస్తూ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పించిన ఘనత బీజేపీకే దక్కిందన్నారు. అంతిమంగా తెలంగాణ ప్రజానీకానికి తాను విజ్ఞప్తి చేసేదొక్కటేనని.., తెలంగాణలో సబ్బండ వర్గాల పక్షాన పోరాడుతున్నదెవరో, 50 లక్షల మంది నిరుద్యోగుల పక్షాన జైలుకు వెళ్లిందెవరో, ఉద్యోగుల పక్షాన ఉద్యమించి జైలుకు పోయిందెవరో, రైతన్నల పక్షాల రక్తం చిందించెదెవరో వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. అంతేకాకుండా పోడు భూములకు పట్టాల కోసం లాఠీ దెబ్బలు తిన్నదెవరో, డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం పోరుబాటు పట్టిందెవరో, గడీలకే పరిమితమై ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ను ధర్నా చౌక్ కు గుంజుకొచ్చిందెవరో వాస్తవాలు ఆలోచించి ఓటేయాలని బండి ప్రజలను కోరారు.

# తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీ..

**మొదటిపేజీ తరువాయి**

చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పొత్తు కూడా ఇంకా ఎవరితో పెట్టుకోలేదన్నారు. అయితే.. ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలన్నది.. ఎవరెవరితో పొత్తు ఉండబోతోందన్నది.. ఆదివారం టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌తో భేటీ అయిన తర్వాత స్పష్టత వస్తుందన్నారు. అయితే.. తెలంగాణలో టీడీపీ పరిస్థితి చాలా బాగుందన్న కాసాని, ఆ ఏపీలో కంటే తెలంగాణలోనే చాలా బెస్ట్ అని కీలక వ్యాఖ్యలు చేశారు.ఇక తాను పార్టీ మారుతున్నట్టు వస్తున్న ప్రచారంపై కూడా కాసాని స్పందించారు. ఆ వార్తలన్ని అవాస్తవని.. తనకు ఏ పార్టీ నుంచి పిలుపు రాలేదని క్లారిటీ ఇచ్చారు. తన దృష్టిలో టీడీపీ మాత్రమే బెస్ట్ అని చెప్పుకొచ్చారు. ఇక రాజకీయ నేతల్లో నారా చంద్రబాబు బెస్ట్ లీడర్ అని పేర్కొన్నారు. కాసాని వ్యాఖ్యలతో మొత్తానికి తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తుందని క్లారిటీ వచ్చింది. అయితే.. అది ఎన్ని స్థానాల్లో.. ఎవరితో కలిసి అన్నది మాత్రం స్పష్టత ఆదివారం సాయంత్రానికి రానుంది.



# కేసీఆర్ అంటేనే ఒక నమ్మకం..



- **గ్రామపంచాయతీలుగా తండాలు, గూడేలు**
- **భూమిలేని పేదలకు రూ.5లక్షల బీమా**
- **కేసీఆర్ హయాంలో అభివృద్ధి ఖిల్లాగా ఆదిలాబాద్**
- **గడప గడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టోను తీసుకెళ్లాలని పిలుపు**
- **డిసెంబరు 3న హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం**
- **బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీష్ రావు**

ఆదిలాబాద్ జిల్లా, విశాల భారతి: మోసం, దగాకు మారు పేరు కాంగ్రెస్, ఆ పార్టీని నమ్మి ఓటేస్తే ఆగం అవుతామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి వస్తే గిరిజన తండాలు, గూడేలను గ్రామపంచాయతీలుగా మారుస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి మోసం చేస్తే.. వాటిని నెరవేర్చింది మాత్రం కేసీఆర్ ప్రభుత్వమని గుర్తు చేశారు. కేసీఆర్ అంటేనే ఒక నమ్మకం అని పేర్కొన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఏజెన్సీలోని గిరిజన రైతులను ఆదుకున్నామన్నారు. రైతు బీమా మాదిరిగానే.. భూమిలేని పేదలకు రూ.5లక్షల బీమా వర్తింప చేస్తామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతులకు 3గంటల విద్యుత్ సరిపోతుందని రేవంత్‌రెడ్డి అంటున్నారు. 3గంటల కరెంట్ కావాల్సిన వాళ్లు కాంగ్రెస్‌కు.. 24 గంటల ఉచిత కరెంటు కావాలనుకునే వాళ్లు బీఆర్ఎస్ కు ఓటువేయాలని కోరారు. కాంగ్రెస్ పాలించే కర్ణాటకలో, భాజపా పాలించే మహారాష్ట్రలో రైతులకు 24గంటల కరెంటు ఇవ్వడం లేదు. కేసీఆర్ హయాంలో ఆదిలాబాద్ అభివృద్ధి ఖిల్లాగా మారింది. బీఆర్ఎస్ మేనిఫెస్టోను గడప గడపకూ తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు మంత్రి హరీష్ సూచించారు. మహారాష్ట్రలో 7 గంటలు విద్యుత్ ఇస్తున్నారని, కర్ణాటకలో 3 గంటలే ఇస్తున్నారని, అలాంటప్పుడు కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇక్కడకు వచ్చి ఏ ముఖం పెట్టుకొని ప్రచారం చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బిడ్డ కావాలా? ఢిల్లీ గడ్డ కావాలా? అన్నారు.

అదిలాబాద్‌లో ఆరెస్సెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇచ్చిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ డకౌట్, కాంగ్రెస్ రనౌట్ కావడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ మాత్రం సెంచరీ కొడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లను అమ్ముకుందని ఆరోపించారు. అదిలాబాద్ టిక్కెట్ ఎంతకు అమ్మారో చెబుతూ, కాంగ్రెస్ పార్టీ వారే విమర్శలు చేస్తున్నారన్నారు. టిక్కెట్లను అమ్ముకునే వారి చేతికి అధికారం ఇస్తే రాష్ట్రాన్నీ అమ్మేస్తారన్నారు.

పదేళ్ల నుంచి రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తోందని.. ఈ పదేళ్లలో కరవు లేదు.. కర్ఫ్యూ లేదు. గతంలో ప్రభుత్వాలు రైతుల నుంచి డబ్బులు వసూలు చేసేవని, ఇప్పుడు కరెంటు బిల్లు లేదు, నీటి తీరువా బిల్లు చెల్లించాల్సిన పనిలేదని చెప్పారు. ఈ దేశంలో రైతులకు డబ్బులిచ్చిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్. మళ్లీ బీఆర్ఎస్ గెలిస్తే ఎకరాకు రూ.16వేలు చొప్పున రైతు బంధు ఇస్తాము. ఏటా 10వేల మంది వైద్యులను దేశానికి తెలంగాణ అందిస్తోంది. ఐటీ ఉద్యోగాల కల్పనలో తెలంగాణ ప్రథమ స్థానంలో ఉంది. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తాము. డిసెంబరు 3న కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

# జడ్చర్ల నుంచి రెబల్ గా పోటీ చేస్తా

- **కాంగ్రెస్ నేత ఎర్ర శేఖర్**
- **ముఖ్య కార్యకర్తలతో కీలక సమావేశం**



**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ కాంగ్రెస్ లో అభ్యర్థుల జాబితా ప్రకటన సెగలు రేపుతోంది. తొలి జాబితాతో కొంతమంది అభ్యర్థులు పార్టీ మీద గుర్రుగా ఉన్నారు. తమ ఆవేదనను వెళ్లగక్కారు. కాంగ్రెస్ అధిష్టానం శుక్రవారం నాడు 45 మందితో రెండో జాబితాను ప్రకటించిన తరువాత అసంతృప్తి మరో స్థాయికి చేరింది. ఇప్పటికే పలువురు నేతలు పార్టీకి రాజీనామా చేయగా కొందరు నేతలు తమ మద్దతుదారులు, కార్యకర్తలతో చర్చలతో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో తనకు టికెట్ రాని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కీలక నిర్ణయం తీసుకున్నారు.నవంబర్ 9న జడ్చర్ల నుంచి రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తానని ఎర్రశేఖర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ రాకపోవటంతో ఎర్ర శేఖర్ శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సర్వేల ద్వారా టికెట్ కేటాయించలేదని.. కార్యకర్తల అభీష్టం మేరకు జడ్చర్ల నుంచి రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తానని ఎర్రశేఖర్ వెల్లడించారు. పార్టీకి రెబల్స్ తలనొప్పిగా మారతారని అధిష్టానం వీరిపై ఫోకస్ చేస్తోంది. సాధ్యమైనంత త్వరగా అసంతృప్తులను శాంతింప చేసి కాంగ్రెస్ ను తెలంగాణలో అధికారంలోకి తీసుకురావాలని భావిస్తున్నారు. జడ్చర్ల అసెంబ్లీ టికెట్ ను మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ప్రయత్నించారు. ఒకానొక సమయంలో టికెట్ ఆయనకే అన్న ప్రచారం చేసుకున్నారు. జడ్చర్ల ఇవ్వకపోయినా నారాయణపేట అసెంబ్లీ సీటు వస్తుందని ఎర్ర శేఖర్ భావించారు. రెండింట్లో ఆయనకు నిరాశే ఎదురైంది. జడ్చర్ల టికెట్ ను అనిరుధ్ రెడ్డికి కేటాయించింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పై రగిలిపోతున్న ఎర్ర శేఖర్, ఇవాళ పార్టీ కార్యకర్తలతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణను శనివారం సాయంత్రం ప్రకటించారు.

# నా చరిత్ర ఏంటో ఖమ్మం మొత్తం తెలుసు

**మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**



**విశాలభారతి, హైదరాబాద్:** ఖమ్మంలో ఏ అభివృద్ధి శిలాఫలకం చూసినా నా చరిత్ర తెలుస్తోందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నాడు 12వ డివిజన్ ఆత్మీయ సమావేశంలో తుమ్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మీడియాతో మాట్లాడుతూ...''పాలేరులో సీఎం కేసీఆర్ వ్యాఖ్యలు చూస్తే ఆయన విలువ తగ్గి మాట్లాడినట్లుగా ఉన్నాయి. ఖమ్మం గడ్డ పౌరుషం ఏంటో చూపించే సమయం వచ్చింది చూపిస్తాం. తెలంగాణ కల సాకారం చేసిన సోనియమ్మ రుణం తీర్చుకునేలా కాంగ్రెస్‌ను గెలిపించాలి. 2009లో తెలుగుదేశం ఎమ్మెల్యేగా ఉన్నపుడే ఖమ్మం తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూపకల్పన చేశా'' అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.





# తెలంగాణ ఎన్నికల్లో భారత రిపబ్లికన్ పార్టీ

- **అధికారంతోనే అన్నివిధాలా స్వేచ్ఛ**
- **వెనకబడిన వర్గాల అభివృద్ధియే మా జెండా, అజెండా**
- **కేసులు ఉన్నవారికి టిక్కెట్లు ఇచ్చేదే లేదు.**
- **రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఏవీ స్వామి**

**హైదరాబాద్,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారత రిపబ్లికన్ పార్టీ పోటీ చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఏవీ స్వామి తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన, బడుగు బలహీన వర్గాల అభివృద్ధియే తమ పార్టీ జెండా, అజెండా అని పేర్కొన్నారు. ఇన్నాళ్లు పార్టీల్ జెండాలు మోసిన వెనుకబడిన వర్గాలు ఇకపై మన పార్టీ జెండా మోసి, రాజకీయంగా ఎదుగుదామన్నారు. 75ఏళ్ళ స్వాతంత్ర్య భారతంలో అల్ప సంఖ్యలో ఉన్న ధనికులు మాత్రమే బాగుపడ్డారే తప్పా అధిక సంఖ్యలో ఉన్న పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. భారత రిపబ్లికన్ పార్టీ జాతీయ పార్టీ కాగా తెలంగాణలో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందని, త్వరలో ఎంపిక పూర్తి చేసి అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. నేర చరిత్ర కలిగిన వారికి తమ పార్టీలో చోటు లేదని, అలాంటి వారికి టికెట్లు ఇవ్వమని స్పష్టం చేశారు.



# తెలంగాణలో ప్రజలు గెలవాలి

- **కాంగ్రెస్ పాలన కోసం జనం ఎదురు చూస్తున్నారు**
- **సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**

**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతోందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. శనివారం నాడు కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎల్పీ లీడర్ భట్టివిక్రమార్క పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన లీగల్ సెల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ...''తెలంగాణ ప్రజల కలలను సాకారం చేయడం కోసం సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. దొరల తెలంగాణ ప్రజల తెలంగాణ మధ్య యుద్ధం జరుగుతోంది. ఈ యుద్ధంలో ప్రజలు గెలవాలి ప్రజా ప్రభుత్వం రావాలి. కాంగ్రెస్ పాలన కోసం ప్రజల పాలన కోసం తెలంగాణ ఎదురు చూస్తోంది'' అని భట్టి విక్రమార్క అన్నారు.



### రాజపుష్పా ప్రాపర్టీ ప్రాజెక్టులివే...

**ప్రాజెక్టు పేరు :** రాజపుష్ప వెస్ట్ అవెన్యూ

**లోకేషన్ :** కోకాపేట్

**సెగ్మెంట్ :** కమర్షియల్ లీజింగ్ స్పేస్ప్రా

**జెక్టు వివరాలు :** 7.45 ఎకరాల విస్తీర్ణంలో బేస్‌మెంట్‌తో కలిపి 33 అంతస్తుల్లో 3.6 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో చేపట్టిన ఈ ప్రాజెక్టు ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది.



# ఆఫీస్ స్పేస్‌లో మనమే రారాజు

## అన్ని మెట్రో నగరాల కంటే హైదరాబాద్‌కు పుష్కళమైన అవకాశాలు

## అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులతో పెరుగుతున్న డిమాండ్

## రానున్న రోజుల్లో ఆఫీస్ స్పేస్‌లో అగ్రస్థానానికి చేరనున్న సిటీ మార్కెట్

**అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులు, గ్రేడ్ ఏ కంపెనీల క్యాంపస్‌లూ, అంతకు మించిన స్టార్టప్ రంగానికి స్వర్గధామంగా మారిన హైదరాబాద్ ఆఫీస్ స్పేస్‌లో రారాజుగా నిలవనుంది. చారిత్రత్మక నేపథ్యంతోపాటు భౌగోళిక పర్యావరణంతోపాటు అందుబాటులోకి వచ్చిన వరల్డ్ క్లాస్ ఇన్ ఫ్రా హైదరాబాద్ నగరానికి ప్రత్యేక వన్నె తెస్తున్నాయి. దీంతో చిన్నా, పెద్దా తేడా లేకుండా హైదరాబాద్ కేంద్రంగా కార్యాలయాలు, పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కంపెనీలు మొగ్గుచూపుతున్నాయి. దీంతో ఏటా వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆఫీస్ స్పేస్ రంగం విస్తరిస్తోంది. ప్రస్తుతం దేశంలోని అన్ని మెట్రో నగరాల కంటే పుష్కళమైన ల్యాండ్ బ్యాంక్, మెరుగైన మౌలిక వసతులు, కంపెనీలకు అవసరమైన నైపుణ్యత కలిగిన మానవ వనరులే సమృద్ధిగా ఉండటమే ఆఫీస్ స్పేస్ రంగంలో హైదరాబాద్ మరిన్ని అవకాశాలను కల్పిస్తున్నాయంటున్న ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ రాజపుష్ప ప్రాపర్టీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో ఈ వారం విశాలభారతి రియల్ టాక్.**

**విశాలభారతి, హైదరాబాద్ :**

**వీబీ : హైదరాబాద్ కేంద్రంగా ఆఫీస్ స్పేస్ డిమాండ్ ఎలా ఉంది?**

**శ్రీనివాస్ రెడ్డి :** సుస్థిరమైన పాలన, మెరుగైన మౌలిక వసతులు, అంతర్జాతీయ రవాణా సదుపాయాలే ఏ నగరంలోనైనా రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రభావితం చేస్తాయి. అలా హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ విస్తరించడంలోనూ ఇవే ప్రధాన కారణాలుగా మారాయి. అన్ని మెట్రో నగరాల కంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సమృద్ధిగా ఉండటంతో దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చి స్థిరపడేవారి సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతున్నది. ఈ క్రమంలో జనాలు వలస వస్తున్నారంటే మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నట్లేనని స్పష్టం చేస్తాయి. అలా వస్తున్నారంటే ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆఫీస్, కమర్షియల్, రెసిడెన్షియల్ రంగాలు బాగున్నట్టేనని చెప్పడానికి నిదర్శనాలుగా నిలుస్తాయి. అలా హైదరాబాద్ కేంద్రంగా అంతర్జాతీయ స్థాయి కంపెనీల పెట్టుబడులతో ఆఫీస్ స్పేస్ కనివినీ ఎరుగని రీతిలో అందుబాటులోకి వస్తున్నది.

**వీబీ : ప్రస్తుతం మార్కెట్ స్థితిగతులేలా ఉన్నాయి ?**

**శ్రీనివాస్ రెడ్డి :** ఉమ్మడి రాష్ట్రంలో కేవలం ఐటీ రంగానికి మాత్రమే హైదరాబాద్‌కు ప్రాధాన్యత ఉండేది. అది కూడా సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పిలిచే బెంగుళూరు తర్వాతే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా పారిశ్రామిక రంగంలో అనూహ్య రీతిలో పురోగతి చెందింది. దీనికి ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలు, ప్రణాళికబద్ధమైన వాణిజ్య, వ్యాపార క్లస్టర్ల ఏర్పాట్లు, ఇండస్ట్రియల్ ఏకో సిస్టంను బలోపేతం చేశాయి. దీంతో హైదరాబాద్ నగరం ఐటీతోపాటు అన్ని రంగాలకు క్రమంగా ప్రాధాన్యతను పెంచుకున్నది. దీంతో నగరం నలువైపులా విభిన్నమైన ఇండస్ట్రీ క్లస్టర్లు, ఐటీ కారిడార్ కేంద్రంగా అంతర్జాతీయ స్థాయి ఐటీ కంపెనీలు, వరల్డ్ లార్జెస్ట్ క్యాంపస్‌ను ఇక్కడే ఏర్పాటు చేయడం రియల్ ఎస్టేట్ రంగానికి కలిసి వస్తోంది.

**వీబీ : ఆఫీస్ స్పేస్‌లో హైదరాబాద్ దూకుడుకు కారణాలేంటి?**

**శ్రీనివాస్ రెడ్డి :** ఎక్కడైనా ఏదైనా కంపెనీ ప్రారంభిస్తున్నారంటే ముందుగా కావాల్సింది తక్కువ ధరతోపాటు, అందుబాటులో ఉండే భూములు. ఇతర మెట్రో నగరాలతో పోల్చితే హైదరాబాద్‌లో కొంత ధరలు తక్కువ ఉండటంతోపాటు లభ్యత కూడా ఎక్కువే. ఆ తర్వాత నైపుణ్యత కలిగిన మానవ వనరులు, కంపెనీలకు అవసరమైన మౌలిక వసతులు ఈ రెండు కూడా హైదరాబాద్ కేంద్రంగా పుష్కళంగా వచ్చాయి. దీంతోపాటు మెరుగైన జీవన ప్రమాణాలను పెంపొందించే భౌగోళిక పరిస్థితులు రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూనే ఉంటాయి. అలాంటి అంశాలే హైదరాబాద్ నగరాన్ని ఆఫీస్ స్పేస్‌లో దూసుకుపోయేలా చేస్తోంది.

**వీబీ :**
**వచ్చే ఐదారేళ్లలో అన్ని మెట్రో నగరాల కంటే హైదరాబాద్ కేంద్రంగా కమర్షియల్ స్పేస్‌లో అగ్రస్థానంలో ఉంటుందనే అంచనాలు ఉన్నాయి.? ఇదే నిజమైతే గనుక ఆ స్థాయిలో ఉండే డిమాండ్‌కు తగినంత ఇన్వెంటరీ, మౌలిక వసతులు నగరంలో అందుబాటులోకి వచ్చాయా?**

**వీబీ : వచ్చే ఐదారేళ్లలో అన్ని మెట్రో నగరాల కంటే హైదరాబాద్ కేంద్రంగా కమర్షియల్ స్పేస్‌లో అగ్రస్థానంలో ఉంటుందనే అంచనాలు ఉన్నాయి.? ఇదే నిజమైతే గనుక ఆ స్థాయిలో ఉండే డిమాండ్‌కు తగినంత ఇన్వెంటరీ, మౌలిక వసతులు నగరంలో అందుబాటులోకి వచ్చాయా?**

**శ్రీనివాస్ రెడ్డి :** ప్రస్తుతం ఉన్న ట్రెండ్ ప్రకారం ఆఫీస్ స్పేస్‌లో హైదరాబాద్ నిజమైన రారాజుగా చెప్పవచ్చు. చాలా అధ్యయనాలు, నివేదికల ప్రకారం బెంగుళూరు, ముంబై, పూణే, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నయ్ వంటి నగరాల కంటే హైదరాబాద్ మెరుగ్గా ఉందని తేలిపోయింది. దేశవ్యాప్తంగా కరోనా లాంటి సంక్షోభ సమయంలోనూ ఇక్కడి మార్కెట్‌లో జోరుగా క్రయవిక్రయాలు జరిగాయి. అదేవిధంగా కమర్షియల్ స్పేస్‌లోనూ ఆ స్థాయిలో వృద్ధి నమోదు అవుతుంది. అంతర్జాతీయ స్థాయి కంపెనీల రాకతో సిటీ కేంద్రంగా కమర్షియల్ స్పేస్, ఆఫీస్ స్పేస్ లీజింగ్ క్రయవిక్రయాలు కూడా పెరుగుతూనే. ఇటీవల వెల్లడైన ఆఫీస్ స్పేస్ అధ్యయనాల ప్రకారం బెంగుళూరు కంటే ముందు వరుసలో ఉందని వెల్లడైంది. గతేడాది రెండో త్రైమాసికంతో పోల్చితే 138శాతం మేర పెరిగిందనేది నగరానికి ఉన్న డిమాండ్‌కు సూచికగా నిలుస్తాయి. విశాలమైన రోడ్లు, మెరుగైన రవాణా సదుపాయాలతోపాటు, ఎస్ఆర్డీపీ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన లింక్ రోడ్లు, ఎక్స్ ప్రెస్ వేస్, సిటీ నలు మూలాల నుంచి అంతర్జాతీయ ఎయిర్ పోర్టుకు చేరుకునేందుకు వీలుగా అందుబాటులోకి రానున్న ఎయిర్ పోర్టు మెట్రోతో రానున్న రోజుల్లో ఏర్పడే రియల్ ఎస్టేట్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక వసతులు కూడా అభివృద్ధి చెందుతున్నాయి.

**వీబీ : హైదరాబాద్ నగరంలో ఆఫీస్ స్పేస్‌కు ఉన్న డిమాండ్ దృష్ట్యా రాజపుష్పా ఎలా వ్యవహరిస్తోంది?**

**శ్రీనివాస్ రెడ్డి :** గడిచిన 15ఏళ్లుగా రెసిడెన్షియల్, కమర్షియల్ సెగ్మెంట్‌లలో భారీ ప్రాజెక్టులతో మొత్తంగా 35లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం చేపట్టాం. ప్రస్తుతం ప్రతిష్టాత్మకమైన రెసిడెన్షియల్, విల్లా ప్రాజెక్టులతోపాటు హైదరాబాద్ కేంద్రంగా విస్తరిస్తున్న ఆఫీస్ స్పేస్ డిమాండ్ దృష్ట్యా సుమారు 5లక్షల విస్తీర్ణంలో ఉండే ఆఫీస్ లీజింగ్‌కు రాజపుష్పా సిద్ధంగా ఉంది. ఇప్పటికే గచ్చిబౌలి కేంద్రంగా 2.17 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టి 5లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో రాజపుష్ప సమిట్ ప్రాజెక్టులో గ్రేడ్ ఏ కంపెనీలు లీజు ప్రాతిపదికన కార్యాకలాపాలు మొదలుపెట్టాయి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లో చేపట్టిన మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాజపుష్ప పారాడిమ్ ప్రాజెక్టు ద్వారా 1.05మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆఫీస్ స్పేస్ లీజ్‌కు సిద్ధంగా ఉంది. కోకాపేట్ కేంద్రంగా మరో 3.6మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే రాజపుష్ప వెస్ట్ ఎవెన్యూ ప్రాజెక్టులతో మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా సిద్ధంగా ఉన్నాం. వీటితోపాటు వరల్డ్ క్లాస్ అమెనిటీస్, క్వాలిటీ లైఫ్‌ను అందించడమే లక్ష్యంగా లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ విల్లా, హైరైజ్ ప్రాజెక్టులను కూడా మార్కెట్లోకి తీసుకువచ్చాం.

**వీబీ : కమర్షియల్‌తోపాటు రెసిడెన్షియల్ ప్రాజెక్టులకు ఎలాంటి ఆదరణ ఉంది. ?**

**శ్రీనివాస్ రెడ్డి :** గత కొంత కాలంగా హైదరాబాద్ కేంద్రంగా ఆఫీసులు ప్రారంభిస్తున్నట్లుగానే కొత్తగా సొంతింటిని నిర్మాణం చేసుకునే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఎగువ మధ్యతరగతి, సంపన్న వర్గాలు కూడా ఐటీ కారిడార్ కేంద్రంగా ఉండే హైరైజ్ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులను కొనుగోలు చేసేందుకు ప్రాధాన్యతనిస్తున్నాయి. దీంతో పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ఐటీ కారిడార్ విస్తరించి ఉన్న ప్రధాన కేంద్రాలను భారీ రెసిడెన్షియల్ ప్రాజెక్టులను చేపట్టాం. అందులో ప్రధానమైనవి తెల్లాపూర్ కేంద్రంగా 28.67 ఎకరాల విస్తీర్ణంలోని లగ్జరీ విల్లా ప్రాజెక్టుగా రాజపుష్ప సెరెన్ డేల్, కోకాపేట్ నియోపోలిస్ మార్గంలో లగ్జరీ హైరైజ్ ప్రాజెక్టుగా రాజపుష్పా ప్రిస్టీనియాను 12.1 ఎకరాల విస్తీర్ణంలో 6 టవర్లతో నిర్మిస్తున్నాం. దీంతోపాటు తెల్లాపూర్‌లో 24 ఎకరాల విస్తీర్ణంలో 40 అంతస్తుల్లో చేపట్టిన రాజపుష్ప ఇంపీరియా, నార్సింగి సమీపంలో 23.75 ఎకరాల విస్తీర్ణంలో 11 టవర్లతో 40 అంతస్తుల భారీ హైరైజ్ ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతుంది.

### రాజపుష్పా ప్రాపర్టీ ప్రాజెక్టులివే...

**ప్రాజెక్టు పేరు :** రాజపుష్ప పారాడిమ్

**లోకేషన్ :** గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్

**సెగ్మెంట్ :** కమర్షియల్ ప్రాపర్టీ ఫర్ లీజ్

**ప్రాజెక్టు వివరాలు :** 2.63 ఎకరాల విస్తీర్ణంలో 1.05 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో బేస్‌మెంట్‌తో కలిసి 24 అంతస్తుల్లో డిజైన్ చేయగా రెడీ టూ ఆక్యుపై ప్రాజెక్టుగా ఉంది.





# దగా దయాకర్ రావు ను తరిమి కొట్టాల్సిన సమయం వచ్చింది

- ధనిక రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారు
- మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేశారు
- కాంగ్రెస్ ప్రజల ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది



**రాయపర్తి,విశాల భారతి:** పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం కోలనుపల్లి, కొండూరు, భూరానుపల్లి, జయరాం తండా గడపకు కాంగ్రెస్ పల్లె పల్లె ఝాన్సమ్మ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మహిళలు మంగళ హారతులతో, కోలాట ఆటపాటలతో ఝాన్సీ రెడ్డికి స్వాగతం పలికారు.
అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ మా చిన్న కోడలైన యశస్విని రెడ్డిని మీరు వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి ఈ అధికార మదంతో రెచ్చిపోతున్న దయాకర్ రావుని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ తొమ్మిది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదని, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం ది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన వారందరికీ ఆరు గ్యారెంటీలు అమలు చేయడంతో పాటు, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు ఈ విధంగా చర్యలు చేపడతాం. 9 సంవత్సరాలు మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, దయాకర్ రావు తరిమికొట్టేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాబోయే 45 రోజులు నాకోసం మీరు కష్టపడండి, రాబోయే ఐదు సంవత్సరాలు మీకోసం నేను కష్టపడతా, ఎమ్మెల్యే గెలిపించిన తర్వాత ఎమ్మెల్యేగా వచ్చే జీతాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసమే ఉపయోగిస్తాను రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం లో, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త బూత్ స్థాయి నుండి ఒక సైనికులు లాగా పని చేయాలన్నారు.



## ఈవిఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించిన ఎస్పీ

**ఆర్.ఓ కార్యాలయ పరిశీలన**

**నల్లగొండ విశాలభారతి:** మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, హాలియలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన ఈవిఎం భద్రతను ఎస్పీ అపూర్వరావు ఐపీఎస్ పరిశీలించారు. అనంతరం నిడమనూర్ ఎంఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించి నామినేషన్లు వేసేందుకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు యస్.బి డీఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరిల్, సిఐలు నరసింహా, సత్యనారాయణ,రాఘవేందర్,గాంధీ నాయక్, నిడ్మనూర్ యం.ఆర్.ఓ కృష్ణయ్య,యస్.ఐలు తదితరులు ఉన్నారు.

# అవినీతికి నిలయంగా మంత్రి జగదీష్ రెడ్డి

**బీఎస్పీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్**

**సూర్యాపేట విశాలభారతి:** మంత్రి జగదీష్ రెడ్డి అవినీతికి నిలయంగా మారాడని బీఎస్పీ సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జానయ్య యాదవ్ మాట్లాడుతూ బహుజన బిడ్డగా నన్ను గుర్తించి ప్రతి ఒక్కరు నా అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం వస్తే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందుతాయని అనుకున్నాం కానీ అగ్రకులాలకు చెందిన నాయకులు అభివృద్ధి చెందుతారని అనుకోలేదని అన్నారు. కెసిఆర్ దళితులను ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి 10 సంవత్సరాల పాటు రాజ్యమేలాడని విమర్శించారు. దళితులకు మూడు ఎకరాల భూమి, ప్రతి పేదవారికి డబల్ బెడ్రూమ్ ఇల్లు, ఇంటికి ఒక ఉద్యోగం పేరుతో ప్రజలను మోసం చేశారని ఆవేదన వెలిబుచ్చారు. తెలంగాణ కోసం ఏర్పాటుచేసిన టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చి తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల నాయకులకు అందిస్తున్నారని, ఇలాంటి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో మంత్రి జగదీష్ రెడ్డిని గెలిపిస్తే తానొక్కడే ఎదిగాడు తప్పా ఇతరులకు ఎవరికి సహాయ పడలేదని ఆరోపించారు. 2014 ముందు ఆస్తులు ఏమి లేని జగదీష్ రెడ్డి ప్రస్తుతం కోటి 50 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన కార్లలో ఏ విధంగా ప్రయాణం చేస్తున్నారో సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రిపై తీవ్ర ఆరోపణలు చేశారు. మంత్రి తన బంధువు పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీ, కలెక్టరేట్ కార్యాలయంలో ఔట్సోర్సింగ్ ద్వారా నియమించిన ఉద్యోగుల నుంచి ఒక్కొక్కరి వద్ద 3 లక్షల రూపాయలు చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. డబ్బులు తీసుకొని ఇప్పటికీ మరో 50 మందికి ఉద్యోగ అవకాశాలు కూడా ఇవ్వలేదని, వారిని మీడియా ముందుకు రాకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణంలో సైతం 500 కోట్ల రూపాయల వరకు కుంభకోణం చేసినట్లు ఆధారాలు ఉన్నాయని తెలిపారు. నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ లో వ్యాపారులు వ్యాపారం చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో పట్టణ 6వ వార్డు కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగా నాయక్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు చాంద్ పాషా, బీఎస్పీ జిల్లా నాయకులు ఆవుల అంజయ్య, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు భీమపంగు రాజు తదితరులు పాల్గొన్నారు.



# మాకు ఏ పార్టీతో జట్టు లేదు

- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం
- రాజకీయ కుట్రలో పావును కాను
- మహిళా రిజర్వేషన్ల చట్టం పోస్ట్ డేటెడ్ చెక్కు లాంటిది



**వెబ్ డెస్క్,విశాల భారతి: ఎక్స్ (ట్విట్టర్)లో "ఆస్క్ కవిత" కార్యక్రమం**
**నెటిజన్ల ప్రశ్నలకు కవిత సమాధానాలు**
**హైదరాబాద్ :** తమకు ఏ పార్టీతో జట్టు లేదని, తెలంగాణ ప్రజలే తమ జట్టు అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తమ పార్టీ సెంచరీ కొట్టడం ఖాయమని, ఈ ఎన్నికల్లో 100కుపైగా సీట్లతో కేసీఆర్ హాట్రిక్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీలు కేవలం సర్వేల్లోనే గెలుస్తాయని, తాము ఎన్నికల్లో గెలుస్తామని అన్నారు. రాజకీయ కుట్రలో తాను పావును కాదని, ధైర్యంగా కొట్లాడే పటిమ తనకుందని తేల్చిచెప్పారు. బీజేపీ బీసీ సీఎం జపం ఎన్నికల గిమ్మిక్కేనని స్పష్టం చేశారు. శనివారం రోజున ఎక్స్ (ట్విట్టర్) వేదిక ద్వారా నిర్వహించిన "ఆస్క్ కవిత" కార్యక్రమంలో నెటిజన్ల ప్రశ్నలకు కల్వకుంట్ల కవిత సమాధానాలు ఇచ్చారు. రాజకీయ, వ్యక్తిగత అంశాలను పంచుకున్నారు.
తెలంగాణ బీజేపీ నాయకత్వ బాధ్యతల నుంచి బీసీని తప్పించి అగ్రవర్ణాలకు అప్పగించారని, కేంద్రంలోని బీజేపీ బీసీల కులగణనను చేపట్టడానికి నిరాకరిస్తుందని ధ్వజమెత్తారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు కోటా ఇవ్వకపోవడమే కాకుండా సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడాన్ని పట్టించుకోవడం లేదని, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని విస్మరిస్తోందని వివరించారు. ఇవన్నింటికి పక్కనబెట్టి ఇప్పుడు తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని, ఇది కేవలం ఎన్నికల గిమ్మిక్కుగా కవిత అభివర్ణించారు. తమకు రాజకీయ ప్రత్యర్థులతో ఎటువంటి డీల్ లేదని, తాము టీమ్ తెలంగాణ అని తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీకి 100 కి పైగా సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఆలోచనాపరులని, పదేళ్ల ప్రగతిని గమనించారని వివరించారు. బాధ్యత ఉన్న ప్రభుత్వాన్ని, భరోసా ఇచ్చే నాయకుడిని ఆశీర్వదించి మళ్లీ ఎన్నుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారత్ జోడో యాత్రపై స్పందిస్తూ... "వంద ఎలుకలు తిన్న పిల్లి హజ్ యాత్రకు వెళ్లినట్లు" ఉందని ఎద్దేవా చేశారు. సర్వేల్లో కాంగ్రెస్ గెలుస్తుందన్న ప్రచారంపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ... 2018లో అదే ట్రిక్ ను ప్రయోగించారని, అప్పుడు కూడా అనేక సర్వేల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్న ప్రచారం చేశారని, కానీ బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్ల చట్టం ఈ ఎన్నికల నుంచే అమలు చేయాలని తమ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ డిమాండ్ చేశారని, కానీ బీజేపీ ప్రభుత్వం మాత్రం పోస్ట్ డేటెడ్ చెక్కులా ఆ చట్టాన్ని రూపొందించిందని మండిపడ్డారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రేక్షక పాత్రవహించిందని విమర్శించారు. ఢిల్లీ మద్యం కేసులో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తనపై నిరాధార తప్పుడు ఆరోపణలు చేయడంపై తీవ్రంగా స్పందించారు. "రాజకీయ కుట్రలో పావును కాను. ధైర్యంగా కొట్లాడే పటిమ నాకు ఉంది" అని తేల్చిచెప్పారు. ఢిల్లీ మద్యం కేసుతో తన పాత్ర ఏమీ లేదని స్పష్టం చేశారు. తనకు బలముంది కాబట్టే ప్రతిపక్షాలు తనపై విమర్శలను ఎక్కుపెడుతున్నాయన్నారు.చంద్రబాబు అరెస్టుపై నెటిజన్లు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ వయస్సులో చంద్రబాబు నాయుడు అరెస్టు కావడం దురదృష్టకరమని, ఆయన కుటుంబ సభ్యులు అనుభవిస్తున్న బాధను తాను అర్థంచేసుకోగలనని పేర్కొన్నారు. తనకు సీఎం కేసీఆర్ ఆదర్శమని తెలిపారు. మంత్రి కేటీఆర్ బాధ్యతాయుతమైన సోదరుడని, ఎన్నో మధురానుబంధాలు ఉన్నాయన్నారు. తన తండ్రి కాకుండా ఇతర రాజకీయ నాయకుల్లో తన అభిమాన నాయకురాలు తృణముల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అని చెప్పారు. సినిమాల్లో తన అభిమాన హీరో చిరంజీవి మరియు అల్లు అర్జున్ అని వెల్లడించారు.



## వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండి

**పాలేరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు**

**పాలేరు విశాల భారతి:** వైయస్సార్ తెలంగాణ పార్టీ గౌరవ అధ్యక్షురాలు వైయస్ విజయమ్మ ఆదివారం అనగా 29102023 ఉదయం 10 గంటలకు ఖమ్మం రూరల్ వైయస్సార్ తెలంగాణ పార్టీ క్యాంప్ ఆఫీస్ దగ్గర్లో టీసివి ఫంక్షన్ హాల్ లో జరుగు పాలేరు నియోజకవర్గ వైయస్సార్ తెలంగాణ పార్టీ నాలుగు మండలాల ముఖ్య నాయకులు మరియు బూత్ స్థాయి నాయకులు సమావేశానికి వైయస్ షర్మిల వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్ రెడ్డి, పిలుపుమేరకు నేలకొండపల్లి మండల గ్రామ బూత్ స్థాయి కమిటీ మరియు వైయస్సార్ అభిమానులకు పెద్ద ఎత్తున జరుగు వైయస్ విజయమ్మ సభను విజయవంతం చేయాలని తెలియజేసిన వైయస్సార్ తెలంగాణ పార్టీ పాలేరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల మహిళా అధ్యక్షురాలు గుడవర్తి స్వరూపారాణి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సూరేపల్లి శ్రీను, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గూగులోతు నాగేశ్వరరావు, బీసీ మండల నాయకులు బోయిన ఉపేందర్, మండల యూత్ నాయకులు జీడిగు గోపి, చెరువు మాదారం గ్రామ అధ్యక్షుడు పరిటాల వరరాజు, రాజేశ్వరం పురం గ్రామ అధ్యక్షుడు ఎర్రబోయిన జంగం, బుద్ధారం గ్రామ అధ్యక్షులు మేదరమెట్ల కాసింబ్రహ్మం, బైరాన్ పల్లి గ్రామ అధ్యక్షుడు మాతంగి రాజేందర్, రాయగూడెం గ్రామ నాయకులు బోయిన సారథి, మేకల సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.




## అమరవీరుల సంస్మరణ సభల వారోత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపు**

**మహబూబాబాద్ విశాల భారతి:** నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయాలని, స్తూపాలు ఉన్నచోట జెండాలు ఎత్తాలని సిఇపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భారత విప్లవ ఉద్యమంలో దున్నే వాడికే భూమి కావాలని దొరలు భూస్వాముల భూములు పంచాలని పేదవాడి రాజ్యం రావాలని నూతన ప్రజాస్వామ్య విప్లవ లక్ష్యం కోసం సాగుతున్న పోరాటంలో అనేకమంది వీరులు నవంబర్ మాసంలోనే రాజ్యం చేత బూటకపు ఎన్కౌంటర్లు మాఫియా గుండాల చేత హత్యలు అనారోగ్యంతో మరణించిన వారు ఎక్కువ మంది ఉన్నారు. వారి ఆశయాలను పునికిపుచ్చుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్కరణ సభలను నిర్వహిస్తున్న అందులో భాగంగా ఈ సంవత్సరం స్థూపాలున్న ప్రతి సెంటర్లో జెండాలు ఎగర వేయాలని వారి ఆశయాలను ముందుకు తీసుకుపోతామని ప్రతిన భునూత నేడు దేశంలో రాష్ట్రంలో పాలకవర్గ పార్టీలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విప్లవ శ్రేణులు ఐక్యతతో ఉద్యమాల్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఎస్కే బాబన్న, డివిజన్ నాయకులు కామ్రేడ్ సామ పాపయ్య, యాస వెంకటనారాయణ, నున్న ఉపేందర్, అన్నారపు హనుమంతు, తెలబోయిన లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ శాతం పెంచే దిశగా సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు

**ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి**

**సెల్ఫీ పాయింట్ ఐ విల్ ఓట్ బికాస్ ఐలవ్ సూర్యాపేట్ నందు ఫోటో దిగిన కలెక్టర్,ఆధనపు కలెక్టర్లు**

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్**




**సూర్యాపేట విశాలభారతి:** జిల్లాలో ఓటింగ్ శాతం పెంచే దిశగా స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు అవశ్యకతపై నియోజకవర్గాలకు 12 చొప్పున సెల్ఫీ పాయింట్స్ ను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నియోజక వర్గాలు అలాగే మండలాల్లో ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలలో సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేసి ఓటు ఆవశ్యకత పై ప్రజలకు అవగాహన కలిగే విదంగా ఐ వి ఓట్ బికాస్ ఐ లవ్ సూర్యాపేట చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సెల్ఫీ పాయింట్ లోఐ విల్ ఓట్ బికాస్ ఐ లవ్ సూర్యాపేట్, కోదాడ, తుంగతుర్తి, హుజూర్ నగర్ అనే విదంగా సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమని, అర్హత ఉన్న ప్రతి ఒక్క ఓటరు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. ఇప్పటికే జిల్లా లోని నియోజక వర్గాలలో ఓటు అవశ్యకత పై టి.యస్.యస్. కళాబృంద సభ్యులచే కళాప్రదర్శనాల నిర్వహిస్తున్నామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కలెక్టరేట్ నందు నియోజక వర్గాలకు పంపిణీ అవుతున్న సెల్ఫీ పాయింట్స్ ను పరిశీలించి సెల్ఫీ పాయింట్ లో అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి లతో కలసి కలెక్టర్ ఫోటో దిగారు..
ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి ,జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజీనామా



**గరిడేపల్లి విశాల భారతి:** బిఆర్ఎస్ పార్టీకి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోవత్ జయ రాం నాయక్ లు రాజీనామా చేశారు. వారు తమ రాజీనామా లేఖను సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ కి పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిరువురు పత్రిక ప్రకటన చేస్తూ మేము బి ఆర్ ఎస్ పార్టీలో బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ల అధ్వర్యంలో పార్టీ పటిష్టత కోసం తమ శక్తి వంచన లేకుండా కృషి చేశామని, అంతే కాకుండా తమ స్వంత డబ్బు తో పార్టీ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కానీ గత కొద్ది రోజులుగా పార్టీలో జరుగుతున్న అవమానాలతో మేము తీవ్ర మనస్తాపం చెందామన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో చివరకు పార్టీలో ఇమడ లేమని నిర్ణయించుకొని పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశామన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గెలుపుకై కృషి చేయాలి

**ఎమ్మెల్యే చిరుమర్తి**



**చిట్యాల విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నకిరేకల్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు కాలనీలలో కలియ తిరుగుతూ ప్రజలతో మమేకమై ఆప్యాయంగా పలకరించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని గణనీయంగా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ముచ్చటగా మూడవసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో మునుపెన్నడూ లేనటువంటి అభివృద్ధి జరిగిందని సంక్షేమ పథకాలను కుల మతాలకి పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు అందేలా కృషి చేశానని అన్నారు. కొందరు రౌడీయిజం చేసే నాయకులు అది చేసిన ఇది చేసినామని చెప్పుకుంటున్నారని చేసిన అభివృద్ధి ఏంటో చూయించాలని గుండాయిజం చేసే నాయకులకు అధికారం ఇస్తే సమైక్యాంధ్ర పాలనలో పడిన బాధలు పడాల్సి వస్తుందని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అందుకు ప్రజలందరూ సహకరించి ఆదరించాలని అన్నారు. పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గూర్చి మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి ఎంపిటిసి ముద్దసాని నీతా రమణారెడ్డి,పిట్టంపల్లి సర్పంచ్ వీసం బాబు, ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, ఆవుల ఐలయ్య, కల్లూరి మల్లారెడ్డి, కొలను సతీష్ గౌడ్ బాలగోని రాజు, నరేందర్, చిన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థకు ధీమా భారతీయ జీవిత బీమా

## ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి డిఎస్ రఘు




**చౌటుప్పల్ విశాల భారతి:** పట్టణ కేంద్రంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్(ఐ.సీ.ఇ.యూ) చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐ.సీ .ఇ.యూ సికింద్రాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రఘు పాల్గొన్నారు. తదనంతరం తను మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ అద్భుతమైన ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి అని భారత ఆర్థిక వ్యవస్థలో ఎల్ఐసి ఉనికి పెట్టుబడులు లేని రంగం అనేది లేదని అలాగే ప్రపంచంలో అత్యంత విలువైన బీమా కంపెనీలలో ఎల్ఐసి ఒక్కటేని అటువంటి భారతీయ జీవిత బీమా సంస్థను ప్రైవేటు పరం కాకుండా కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు M.N శ్రీనివాసులు, డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ పెరుమాండ్ల బాలస్వామి, కామ్రేడ్ సామ్యూల్, భారతీయ జీవిత బీమా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ జి వెంకన్న, ఏజెంట్ నాయకులు గాదే సైదులు, బత్తుల వెంకటేశం, దేవరకొండ శ్రీనివాస్, జీ విటల్, మరియు ఇతర ఏజెంట్ మిత్రులు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయ్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కామ్రేడ్ జి భాస్కర్ రాజు, కార్యదర్శిగా కామ్రేడ్ వంగవీటి నరసింహ, ఉపాధ్యక్షుడిగా కామ్రేడ్ ఎం గణేష్, సహాయ కార్యదర్శి గా వీడిఎల్ కామేశ్వరి, డి రాము, కోశాధికారిగా ఎన్ రామకృష్ణ, ఉమెన్స్ సబ్ కమిటీ మెంబర్ గా ఆర్ అరుణ, కార్యవర్గ సభ్యులుగా కామ్రేడ్ పాలెం యాదగిరి, ఎల్ కిషన్ నాయక్, వి లక్ష్మి గార్లను ఎన్నుకోవడం జరిగింది.

# బీఎస్పీలో సూర్యాపేట అడ్వకేట్ల చేరిక

## పార్టీ కండువా కప్పి బీఎస్పి లోకి ఆహ్వానించిన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్యయాదవ్



**సూర్యాపేట విశాలభారతి :** సూర్యాపేట పట్టణంలో పలువురు అడ్వకేట్లు శనివారం బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో పార్టీ కండువాను కప్పుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ అడ్వకేట్ బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో బీసీలు ,దళితులు ప్రాక్టీస్ చేస్తుంటే అవమానం చేసిన సందర్భాలు ఉన్నాయని, నాటి నుండి నేటి వరకు బీసీలకు అవమానాలు తగ్గలేదని అన్నారు. ఉన్నత వర్గాలకు చెందిన రెడ్లు, వెలమ వర్గాలే పోటీలో ఉంటున్నాయని, అలాంటి పరిస్థితుల్లో బీసీ వాదంతో జానయ్య ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. జానయ్యకు మద్దతుగా బీసీ అడ్వకేట్లు మద్దతు తెలుపుతున్నామని అన్నారు. ఇప్పటి వరకు మంత్రి జగదీష్ రెడ్డి బహుజన కులాలను వాడుకొని ఇప్పుడు బీసీలకు పదవులు అడిగినందుకు అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రజలు ఆలోచించాలని అన్నారు. 2014 నుండి 2023 వరకు లేని కేసులు ఒక్క నెలలోనే ఇన్ని కేసులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. బిసి వాదం నిలబెట్టేందుకు ముందుకు వచ్చిన జానయ్య కు పూర్తి మద్దతు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ విద్యావంతులు, యువకులు ఈ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలపై ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. బహుజన వాదాన్ని గెలిపించుకోవడం కోసం అన్ని రకాలుగా పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారిలో సీనియర్ న్యాయవాదులు తంతనపల్లి బిక్షమయ్యగౌడ్, బాణాల విజయ్, మాంద్ర మల్లయ్య యాదవ్, సుంకర బోయిన రాజు యాదవ్, మంతపురం కిషోర్ కుమార్, అలిశెట్టి రేణుక యాదవ్,బొజ్జా అనిల్ కుమార్,ఉప్పల మహేష్ యాదవ్, వేల్పుల అనిల్ కుమార్ యాదవ్, బానోత్ అమర్ నాయక్ తదితరులున్నారు.

# జర్నలిస్టులను ముందస్తు అరెస్టులు చేయడం అన్యాయం

### ప్రభుత్వానికి మంత్రి ఎర్రబెల్లికి వ్యతిరేకంగా వార్తలు రాస్తే ముందస్తు అరెస్టులా?

### వాస్తవ వార్తలు రాసే విలేకర్లన్లు భయభ్రాంతులకు గురిచేస్తున్న మంత్రి మరియు పోలీస్ అధికారులు




**తొర్రూర్ విశాల భారతి:** తొర్రూరు పట్టణ కేంద్రంలో స్థానిక విలేకరులను శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. దాన్ని ఖండిస్తూ శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో స్థానిక విలేకరులు సంయుక్తంగా మాట్లాడుతూ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబాబాద్ పర్యటన సందర్భంగా స్థానిక వర్కింగ్ జర్నలిస్టులను ముందస్తు అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నిస్తూ? తొర్రూరు పట్టణ మరియు మండల కేంద్రంలో విలేకర్లుగా సుమారు 110 మంది ఉన్నప్పటికీ కేవలం ఇద్దరు లేదా ముగ్గురు విలేకర్లన్లు మాత్రమే ఎలాంటి ఆధారాలు చెప్పకుండా ముందస్తు అరెస్టు చేసి బైండోవర్ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆరోపిస్తూ ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య అనుసంధానకర్తలుగా ఉంటూ ప్రతిరోజు సమాజంలో జరిగే వివిధ సంఘటనలకు సంబంధించిన వార్తలను సేకరించి ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ప్రజలను చైతన్యవంతం పరిచే ప్రజా గొంతుకలను ముందస్తు అరెస్టులతో భయభ్రాంతులకు గురి చేయడం సబాబు కాదంటూ మంత్రికి వ్యతిరేకంగా వాస్తవ వార్తలు ప్రచురించినందుకు ఈ ముందస్తు అరెస్టు చేయించడం సిగ్గుచేటు అని ఆవేదన వ్యక్తం చేస్తూ అరెస్టులతో విలేకరుల గొంతులను అధికార పార్టీ నొక్కడం అంటే అది మీ నైతికతకు నిదర్శనం అని తెలుపుతూ చరిత్రలో ఏనాడు కూడా జర్నలిస్టులను రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన మరియు బహిరంగ సభ ఉన్నందని ముందస్తు అరెస్టు చేసి సొంత పూచికత పై విడుదల చేయడం హాస్యాస్పదంగా ఉందంటూ స్థానిక విలేకరులను ఒక రౌడీ షీటర్ క్రిమినర్స్ గా చిత్రీకరించడం అవివేకం అని అంటూ సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా వర్కింగ్ జర్నలిస్టులను ముందస్తు ఆ అక్రమ అరెస్టులతో అవమానపరచడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మమ్మద్ అమీర్,బూరుగు శ్రీకాంత్ గౌడ్, మాచర్ల శ్రీనివాస్ గౌడ్, పొన్నోజు యశ్వంత్,మడిపెద్ది కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా భాస్కర్ నియామకం

**తొర్రూరువిశాల భారతి:** మాదిగ లాయర్ల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా మండలంలోని గుర్తురు గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది జెల్ల భాస్కర్ ను నియమించారు. గత 8 సంవత్సరాల నుండి వివిధ కోర్టులలో పని చేస్తూ పేద ప్రజల పక్షాన కేసులు వాదించి వారి పక్షాన నిలిచారు. డిగ్రీ నిజం కాలేజ్ నుండి పట్టా పొంది ఉస్మానియా యూనివర్సిటీలో లా పట్టా పొంది, తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి,నిజం కాలేజ్ లో ఉద్యమ నాయకుడిగా మంద కృష్ణ మాదిగ అడుగు జడల్లో నడుస్తూ అణగారిన ప్రజల పక్షాన నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సర నుండి తొర్రూరు కోర్టులో ప్రాక్టీస్ చేస్తూ జాతి ఉద్యమంలో చురుగా పని చేస్తున్న తనకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు విరేశ్,జాతీయ అధ్యక్షుడు వివి.రత్నంలకు ధన్యవాదాలు తెలిపారు.



# స్టేషన్ ఘనపూర్‌లో బీఆర్ఎస్ గెలవడం ఖాయం

### కడియం శ్రీహరిని మెజారిటీతో గెలిపించాలి

### పిఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు

**జఫర్ గడ్ విశాల భారతి :** రానున్న శాసనసభ ఎన్నికల్లో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలని ముగ్దమ్ తండా, చిన్న తండాలో క్లస్టర్ కన్వీనర్, బూతు కమిటీ కన్వీనర్, పిఏసీఎస్ చైర్మన్ తీగాల కరుణాకర్ రావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు ప్రజలను ఎంతగానో,ఆకట్టుకున్నాయని మునుపెన్నడూ లేని విధంగా,గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన,వెనుకబడిన బలహీన వర్గాలు,కేసీఆర్ ప్రభుత్వంలో ఆసరా పెన్షన్లు,ఇంటింటికి తాగు నీరు,సాగు నీరు, ముదిరాజులకు చేప పిల్లల పంపిణీ కార్యక్రమం,చేనేత కార్మికులకు చేయూత అందించే కార్యక్రమం, యాదవ సోదరులకు గొర్రెల పంపిణీ కార్యక్రమం బలహీన వర్గాలకు చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. నీతికి నిజాయితీకి మారుపేరు స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి ప్రధాత కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటు వేసి కడియం శ్రీహరిని గెలిపించుకుని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసు కుందామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు లక్ష్మి స్వామి నాయక్, క్లస్టర్ మెంబర్ శంకర్,డైరెక్టర్ చిన్న నాయక్, వార్డ్ సభ్యులు కడియం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయండి

## తొగరు రమేష్, మండల పార్టీ అధ్యక్షులు



**మునగాల విశాల భారతి:** కోదాడలో నేడు జరిగే ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ మండల బీఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నేడు కోదాడ పట్టణంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటున్నట్లు తెలిపారు. మునగాల మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీఎం ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు.



# విద్యార్థి నిరుద్యోగులు అభ్యర్థి ఉద్యమ నేత పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ను గెలిపించి అసెంబ్లీకి పంపించండి

**మునగాల విశాల భారతి:** కోదాడ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా విద్యార్థి నిరుద్యోగులు తరపున పోటీ చేస్తున్న ఉద్యమ నేత పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భాష్యం వంశీ నిరుద్యోగులకు యువకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ విద్యార్థి నిరుద్యోగ తరపున కోదాడ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ను కోదాడ ఎమ్మెల్యేగా గెలిపించాలని కోదాడలో విద్యార్థి సంఘాలు తీర్మానించాయి అని అన్నారు. నిరంతరం ప్రజా విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో పోరాడుతున్న రామకృష్ణ యాదవ్ కు కోదాడ అసెంబ్లీ స్థానంలో యువకులు విద్యార్థులు నిరుద్యోగులు కలిసికట్టుగా ఉండి గెలిపించుకుంటామని అన్నారు. గత 20 సంవత్సరాలుగా స్వార్థం లేకుండా ప్రజాసేవ చేస్తున్న సామాన్యుడిగా గెలిపించి అసెంబ్లీకి పంపిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో లింగరాజు గౌడ్, గద్దల వీరబాబు, సన్నీ వర్మ, సందీప్, సంజయ్, నవీన్ ముదిరాజ్, సువర్ణాచారి, గోపి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి ఎన్నికల ప్రచార సభలా.?



**కోదాడ విశాల భారతి:** వాహనాల్లో లెక్కకు మించి ప్రజలను ఎక్కించి ఎన్నికల ప్రచార సభలకు తరలిస్తూ రాజకీయ పార్టీల నాయకులు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న తీరు గర్హనీయమని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు ఆటో, ట్రాక్టర్ లల్లో అపరిమితంగా ప్రజలను ఎక్కించి ప్రచార సభలకు తరలిస్తున్నారని చెప్పారు. ట్రాక్టర్ మనుషులు ప్రయాణించే వాహనం కాకపోయినా యాభై మందికి తక్కువ కాకుండా జనాన్ని ఎక్కిస్తున్నారని ఆరోపించారు. గ్రామాలలో వ్యవసాయ పనులకు పోకుండా కూలీలను బలవంతంగా ఆ కూలి డబ్బులు మేమిస్తామంటూ వృద్ధుల్ని, పదేండ్ల వయసున్న పిల్లల్ని సైతం వదలకుండా బలవంతంగా ప్రచార సభలకు తరలిస్తున్న వైనం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పాల్గొన్న పాలేరు నియోజకవర్గ ప్రచార సభ సందర్భంగా సుమారు యాభై మంది ప్రయాణిస్తున్న ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు చనిపోవడం, పలువురు గాయపడడం జరిగిందని గుర్తు చేసారు. ఈ దుర్ఘటనలో చనిపోయిన ఒక్కొక్కరికి యాభై లక్షలు, గాయపడిన వారికి పది లక్షల చొప్పున భారాస పార్టీ నగదు సహాయం అందించాలని డిమాండ్ చేసారు. వాహనాల్లో పరిమితికి మించి జనాలను ఎక్కించకుండా, ఎన్నికల నిబంధనావళిని కఠినంగా అమలు చేయాలని పోలీస్, ఎన్నికల అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# నిరుద్యోగులను మోసం చేసిన కెసిఆర్ ను ప్రశ్నించండి

## పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి



**కోదాడ విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రం కోసం నిరుద్యోగులు, యువకులు, ఉద్యమకారులు అనేక ఉద్యమాలు చేసి బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలలో కనీసం 50 వేల పోస్టులు కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులను యువకులను కెసిఆర్ ప్రభుత్వం మోసం చేసిందని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి అన్నారు. నేడు కోదాడ పట్టణంలో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభలో కెసిఆర్ ను యువకులు నిరుద్యోగులు సమస్యలపై ప్రశ్నించాలని నిరుద్యోగులను యువకులను వారు కోరారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో వచ్చినటువంటి తెలంగాణ రాష్ట్రంలో యువకులకు తీరని అన్యాయం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. టీఎస్పీఎస్సీ బోర్డు నిర్వాహకం మూలంగా ఏ ఒక్క పరీక్ష కూడా పూర్తిచేసి నియమకాలు చేసిన పరిస్థితి లేదని టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగంగానే లీకేజీలు, రద్దులు, వాయిదాల పేరుతో కాలం వెళ్లదీయడం మూలంగా ఎన్నో ఏళ్లుగా ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందని వారన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు పడగానే నిరుద్యోగులు ఉద్యోగాలు వస్తాయని ఆశలతో లక్షల రూపాయలు పెట్టి కోచింగ్ లో తీసుకొని రూమ్ లో ఉండి చదువుతున్న నిరుద్యోగులు లీకేజీలు, రద్దుల మూలంగా నిరాశకు గురవుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కనీసం నిరుద్యోగుల గురించి, ఉద్యోగాల గురించి, నిరుద్యోగ భృతి గురించి ప్రస్తావన కూడా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులు యువకులు ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులను ఓడించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# రోడ్ల మరమ్మత్తులు తక్షణమే ప్రారంభించాలి

### నాయకులకు ఓట్ల మీద ఉన్న ప్రేమ రోడ్లమీద లేదు

### తక్షణమే రోడ్ల మరమ్మత్తులు ప్రారంభించి, ప్రజల ప్రాణాలు కాపాడాలి

### సామాజిక కార్యకర్త కర్నె రవి

**మణుగూరు విశాల భారతి :** మణుగూరు సురక్ష బస్టాండ్ నుండి భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ వరకు పాడైపోయిన రోడ్లను తక్షణమే పునరుద్ధరించాలని, మణుగూరు అడ్వకేట్ సామాజిక కార్యకర్త కర్నె రవి అక్టోబర్ 21వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలకు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన జిల్లా కలెక్టర్, సురక్ష బస్టాండ్ నుండి బిటిపి ఎస్ వరకు తక్షణమే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని, బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం నాడు మన ఊరు నగరం ప్రధాన రహదారిని ఇంతవరకు కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిటిపి ఎస్ కు బొగ్గు సరఫరా చేసే లారీల వల్ల సంవత్సరాలుగా రోడ్లు పాడైపోతున్న, స్థానిక శాసనసభ్యులు కానీ, స్థానిక ప్రజా ప్రతినిధులు గాని అధికారులు గాని పట్టించుకున్న పాపాన పోలేదని కర్నె రవి తెలిపారు. రోడ్డుపై ఎన్నో ప్రమాదాలు జరుగుతూ ఎందరో చనిపోతున్న ప్రజా ప్రతినిధులకు చీమకుట్టినట్లైనా లేదని ఆయన విమర్శించారు. ప్రజా ప్రతినిధులకు ఓట్ల మీద ఉన్న ప్రేమ రోడ్లమీద లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కాంతారావు కి అధికారం మీద ఉన్న ధ్యాస ప్రజల సమస్యల మీద లేదని ఆయన అన్నారు, ఆయన ప్రచారానికి వెళ్తున్నప్పుడు ఈ రోడ్డు ఆయనకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కలెక్టర్ ఆదేశానుసారం తక్షణమే రోడ్ల మరమ్మత్తులు.నిర్వహించి, ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆర్ అండ్ బి అధికారులు మరియు బి టి పి ఎస్ సిఈ ని కర్నె రవి కోరారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి గుడిపాటి



**చిట్యాల విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ అన్నారు. చిట్యాల మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షులకు నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం గుర్తుకు సంబందించిన వాల్ పోస్టర్స్, కరపత్రాలు, కండువాలు, జెండాలను,బైక్ స్టికర్స్ ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అద్దెలింగారెడ్డి, కొండకింది వెంకట్ రెడ్డి, ఉయ్యాల శివ గౌడ్ తదతరులు పాలుగొన్నారు.



# మీ కుటుంబ సభ్యుడిని అవుతా, ఆపదలో ఆదుకుంటా

**పిల్లుట్ల రఘు**

**హుజూర్ నగర్ విశాల భారతి:** పాలకీడు మండలం జాన్ పాహాడు గ్రామంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తు అభ్యర్థి పిల్లుట్ల రఘు గడపగడప భరోసా యాత్రలో భాగంగా గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలు వింటూ, మన కుటుంబంలలో మన వారు రాజకీయాల్లో ఉంటే మనకు ఏ ఆపద వచ్చిన సమస్యను పరిష్కరించుకోవచ్చని అన్నారు. కుటుంబాల్లో కూడా ఒకడు రాజకీయాల్లో ఉండాలని ఉద్దేశంతో మీ కుటుంబాల నుంచి వచ్చిన బిడ్డగా సింహం గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. అవినీతి దొరల పాలనలో సామాన్యుల పరిస్థితి దుర్భరంగా మారిందని, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు పథకాలు, సబ్సిడీలు పార్టీలో ఉన్న నాయకులకే వస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో సామాన్యులను పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది ప్రజా పాలనకు పార్టీలతో సంబంధం లేదని, నిజాయితీ పాలనను, నిస్వార్థ పాలనను ప్రజలకు తను చేసి నిరూపిస్తానని అన్నారు. ప్రజలు కూడా పార్టీలను నమ్మవద్దని, ప్రజల మంచి కోసం పాటుపడే వ్యక్తిగా సింహం గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని పిల్లుట్ల రఘు అన్నారు. మూడు సంవత్సరాలలో నియోజవర్గంలో కొన్ని లక్షల మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన ఘనత తనదే అని అన్నారు. అనేక గ్రామాలలో బొడ్రాయి ప్రతిష్టలు, గుడి నిర్మాణాలు, అన్నదానాలు, ఆర్థిక సహాయలు, అంబేద్కర్ విగ్రహాలు, నిరుద్యోగులకు కోచింగ్తో పాటు ఉచిత భోజన వసతులు నా సొంత ఖర్చులతో గతంలో చేశానని తెలిపారు. ఈ ఒక్కసారి అవకాశం ఇచ్చి సింహం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు పథకాలు ప్రజల ముందుకు తీసుకువస్తానని తెలిపారు. ప్రజాస్వామ్య పాలన అంటే పార్టీలతో సంబంధం లేదు. అవినీతి నాయకులను, ప్రజలను మోసం చేసే నాయకులును నియోజకవర్గం నుంచి సింగిల్ గా సింహం గుర్తుతో గెలిచి గెంటి వేస్తానని అన్నారు. ఏది ఏమైనా అందరి దేవుళ్ళ దీవెనలతో, ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి, జానపాడు సైదన్న సాక్షిగా మనలో మనకు గొడవలు పెట్టే పార్టీలను నియోజకవర్గం నుంచి పంపించి స్వచ్ఛమైన ప్రజాపాలనను తాను చేసి నిరూపిస్తానని సింహం గుర్తు ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి కుక్కల వెంకన్న, పిఆర్ఓ శివారెడ్డి, రఘు అభిమానులు, ఓజో ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కమనీయం శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం

**కన్నుల పండుగగా శ్రీ వేణు గోపాల స్వామి రుక్మిణి సత్యభామల కళ్యాణం**

**చిట్యాల విశాలభారతి:** చిట్యాల మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామంలో అనాదిగా వెలసిన శ్రీ వేణు గోపాల స్వామి వారి కళ్యాణం భక్త జనుల మధ్య అత్యంత కన్నుల పండుగలా ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు భీష్మ చారి మరియు అర్చక బృందం సమక్షం లో ప్రాతక్కాల పూజ, సుదర్శన హోమం,మహా పూర్ణాహుతి అనంతరం స్వామివారి కళ్యాణం జరిగింది. ఆలయ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు,పుస్తే మెట్టెలు సమర్పించారు. అనంతరం భక్తులు వడి బియ్యాలు , పసుపు కుంకాలు సమర్పించుకున్నారు. గ్రామానికి చెందిన దాసోజు వేంకట చారి దంపతులు స్వామి వారికి రుక్మిణీ, సత్య భామలకి వెండి కిరీటాలు సమర్పించారు. బెల్లీ సైదులు అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్మినేడు ఆంజనేయ స్వామి దేవ్థాన ఈఓ అంబటి నాగిరెడ్డి, గ్రామ సర్పంచ్ బర్రి రవీందర్ రెడ్డి, ధర్మకర్తలు, గుత్తా శ్రీధర్ రెడ్డి,లెంకల శ్రీనివాస్ రెడ్డి, బెల్లీ వెంకన్న, దసోజు వినయ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**టార్గెట్ పూర్తి కాకపోతే తదుపరి చర్యలు • జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్**



**సూర్యాపేట విశాలభారతి:** జిల్లాలో అన్ని జి.పిలలో ఎన్ ఆర్ జి ఎస్ పెండింగ్ పనులను వారంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని ఏ.పి.ఓ లు, ట్.ఏ.లు ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎన్ ఆర్ జి ఎస్ పనులపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంకతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జి.పి లో ఉన్న ప్రతి నర్సరీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సిబ్బందికి ఇచ్చిన లక్ష్యం పూర్తి చేయక పోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. వారంలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని లేనియెడల చర్యలు తప్పవని ఆదేశించారు. గ్రామ పంచాయితీ హరితహారం నర్సరీ 42,43,000కు గాను 32,04,000 బ్యాగులు మట్టితో నింపడం ఇప్పటివరకు 74.12% బ్యాగుల్లో మట్టి నింపడం జరిగినదని తెలిపారు. మిగిలిన పనులను వారం రోజుల్లో అనగా 04.11.2023 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిదంగా మట్టి నింపిన బ్యాగుల్లో విత్తనాలను నాటడం 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. జరిగిన పనులకు వేతన చెల్లింపులు చేయాలని , కూలీలకు సరాసరి వేతనం పెంచుటకు తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు. సంపద వనాలు అసంపూర్తిగా వున్న బ్లాకులలో మొక్కలు నాటాలని అదేవిదంగా ప్రతి గ్రామపంచాయితీలో తక్కువలో తక్కువ 25 మంది కి పని కల్పించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా అలాగే విత్తనాలు కొనుగోలుకు అడ్వాన్స్ అందించనున్నట్లు కలెక్టర్ ఈ సందర్బంగా తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, పి.డి. కిరణ్ కుమార్, ఏ.పి.ఓ లు, టి.ఏ.లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ లోకి చేరికలు

**భద్రాచలం విశాల భారతి:** దుమ్ముగూడెం మండలం M.కాషినగరం లో డాక్టర్ తెల్లం వెంకట్రావ్ గెలుపులో భాగస్వామ్యులు కావాలి అని సీపీఎం పార్టీ నుంచి సుమారు 70 కుటుంబాలు డాక్టర్ తెల్లం వెంకట్రావ్ సమక్షంలో చేరారు. కాశినగరం ప్రజలు గ్రామ సమస్యలు వెంకట్రావుకి తెలుపగా , వచ్చే ఎన్నికల్లో కార్ గుర్తుకి ఓటు వేసి గెలిపించినట్లయితే గ్రామ సమస్యలను తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సీపీఎం నుండి బి.ఆర్.యస్ పార్టీ లో చేరిన వారిలో ముఖ్యులు చింతెం సులోమని, లాడే శాంతకుమార్, దాసమల్ల నాగరాజు , పొడుతూరి నర్సింహ రావు, బందెల రవి , చింతేం వెస్లీ దాసరి బిక్కం తదితరులు మరియు గ్రామం ప్రజలు మొత్తం పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సత్యాలు , జెడ్ పి టి సి సీతమ్మ , భద్రాచలం డివిజన్ నాయకులు రమేష్ గౌడ్ , యమున వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# కోర్టు కానిస్టేబుల్ లతో సమావేశం

**భద్రాచలం విశాల భారతి:** ఏఎస్పీ పరతోష్ పంకజ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో కోర్టు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. భద్రాచలం సబ్ డివిజన్లో ఈ మధ్యలో 2 POCSO కేసులలో శిక్షలు ఖరారు కావడం జరిగింది, అదేవిధంగా NDPS గాంజాయి 10 కేసులలో నేరం రుజువు కావడంతో శిక్షలు ఖరారు కావడం జరిగింది. ఇదేవిధంగా రానున్న కేసు లలో కూడా కోర్టు కానిస్టేబుల్ లు నిబద్ధతతో పనిచేసి భద్రాచలం కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో భద్రాచలం సిఐ నాగరాజు రెడ్డి, ఏ ఎస్ఐ గంజి శశిధర్, దుమ్ముగూడెం హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ నవీన్, చర్ల కానిస్టేబుళ్లు సురేష్ బాబు, సైదులులు పాల్గొన్నారు.

# అసమ్మతి నాయకులను బొజ్జగిస్తున్న డాక్టర్ తెల్లం వెంకట్రావు

**-వెంకటాపురంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సర్పంచ్ లు తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరిక**
**నాలుగైదు సమావేశాలు అనంతరం పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న మానే రామకృష్ణ**
**ఉద్యమకారుడు కొలిచలం నవీన్ నీ కలిసిన డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**భద్రాచలం విశాల భారతి:** భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఒకవైపు ప్రచారంలో దూసుకుపోతూ, మరోవైపు అసమ్మతి దారులను కలుపుకొని పోతూ, భద్రాచలం నియోజకవర్గంలో కారు గేరు మార్చినట్లు కనపడుతుంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వెంకటాపురం సర్పంచ్ లలిబాబు, మడకం సారయ్య, సర్లం సమ్మయ్య తదితర సర్పంచులను తెల్లం వెంకట్రావు తో పాటు గంప రాంబాబు, గోడపాటి శ్రీనివాస్ చక్రం తిప్పి తిరిగి బిఆర్ఎస్ పార్టీలోకి తీసుకురావడం జరిగింది. మొన్నటి వరకు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు సిద్ధమైన మానే రామకృష్ణ ఇటీవల జరిగిన నాలుగైదు సమావేశాల్లో కనిపించలేదు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగినటువంటి సమావేశంలో డాక్టర్ తెల్లం వెంకటరావుతో కలిసి మానే రామకృష్ణ పాల్గొన్నారు. అదేవిధంగా ఉద్యమకారుడు న్యాయవాది కొలిచలం నవీన్ కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు శనివారం నవీన్ స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడటం జరిగింది. ఈ విధంగా భద్రాచలం నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రచారంలో దూసుకుపోతూ మరోవైపు అసమ్మతిదారులను బొజ్జగిస్తూ కలుపుకొని పోతుండటం బిఆర్ఎస్ పార్టీకి కలిసి వచ్చే అంశం *రోజురోజుకీ గ్రూపు రాజకీయాలు సమస్య పోయి సమన్యంగా పనిచేయటం తెల్లం గెలుపు ఖాయం అనిపిస్తుంది.



# అక్రమ విద్యుత్ మోటార్లతో నీటి చోరీ

**నేరేడుచర్లవిశాల భారతి:** అక్రమ విద్యుత్ మోటార్లతో నీటి చోరీ చేస్తున్నట్లు సొసైటీ బాధ్యులు ఇంజమూరి వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె గ్రామ ఊరచెరువు యందు ఇప్పటికే నీరు తక్కువగా ఉన్నాయని చెరువు పై బాగాన భూములు గల రైతులు అక్రమ విద్యుత్ మోటార్లతో చెరువు యందు నీటిని వాడుచూ నీటి సామర్థ్యం తగ్గుదల చేస్తున్నారనీ దీనివల్ల ఇటీవలి చెరువులో వదిలిన చేప పిల్లలు చనిపోయి పేదమత్స్య కారులమైన మేము ఆర్థికంగా నష్టపోతామనీ సొసైటీ సభ్యులు వాపోయారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చెరువు చూట్టూ గల మోటర్లు గలవారు విద్యుత్ శాఖ అనుమతులు ఉన్న వారైనా లేని వారైనా చెరువు యందు నీటిని వాడే నిబంధనలు లేవని దీనివల్ల నీరులేక చేపలు చనిపోవడంతో పాటు రాబోయే రోజుల్లో గ్రామ ప్రజలకు,పశువులకు త్రాగు నీటి సమస్య ఎదుర్కోవాల్సి వస్తుందని ఇట్టి విషయమై పలుసార్లు ఇరిగేషన్ అధికారులకు,విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చామనీ,వెంటనే సంబంధిత మోటర్లను తొలగించి సొసైటీ సభ్యులకు జరిగే నష్టాన్ని,గ్రామ ప్రజలు రాబోయే రోజుల్లో ఎదుర్కోబోయే నీటి తీవ్రత సమస్య నుంచి కాపాడాలని అధికారులను సొసైటీ సభ్యులు కోరుకున్నారు.ఈ సమావేశంలో సిరికొండ నాగయ్య,మట్టయ్య యామగాని లచ్చయ్య, యడవల్లి రాములు,నాయిని వెంకటయ్య,గుడుగుంట్ల లింగయ్య,మధు,యడవల్లి వెంకటకృష్ణ,సిద్దపంగ సోమయ్య,యామగాని రాంబాబు,యామగాని నరేష్, వలదాసు వేణు,వలదాసు వెంకటి,యడవల్లి సుధాకర్ , సిద్దపంగ వెంకటేశ్వర్లు, యామగాని సతీష్ గౌడ్, పాలారపు సైదులు,ఆవుల భిక్షం,ఇంజమూరి హరీష్, నాయిని నర్సయ్య,యడవల్లి శ్రీను కోడిరెక్క శ్రీను,నాయిని బాలకృష్ణ,యడవల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీపై విజయ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు



**నేరేడుచర్ల విశాల భారతి :** నిన్న సూర్యాపేటలో జనగర్జన పేరుతో జరిగిన బారీ బహిరంగ సభలో పాల్గొన్న అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేంద్ర హోమ్ శాఖ మంత్రివర్యులు అమిత్ షా గారిని హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన నేరేడుచర్ల మండల అధ్యక్షులు పార్తనబోయిన విజయ్ కుమార్ ఈ సందర్భాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ చిన్న కార్యకర్తలకు సైతం ఇలాంటి అద్భుత అవకాశాలు రావడం ఒక్క భారతీయ జనతా పార్టీ లోనే సాధ్యమవుతుందని వారియొక్క ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి అవకాశం కల్పించిన రాష్ట్ర పార్టీ కి, జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు.



# తెలంగాణలో బహుజన రాజ్యాన్ని నిర్మించుకుందాం

**బిఎస్పి జిల్లా ఇంచార్జి రాపోలు నవీన్ కుమార్**

**నేరేడుచర్ల విశాల భారతి:** తెలంగాణలో బహుజన రాజ్యాన్ని నిర్మించుకుందాం అని బిఎస్పి జిల్లా ఇంచార్జి రాపోలు నవీన్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో నియోజకవర్గ అసెంబ్లీ స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కొండా భీమయ్య గౌడ్, ఇంచార్జిలు రాపోలు నవీన్ కుమార్,చదపంగు రవి కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కుటుంబ పాలన అంతం చేయబోతున్నారని ప్రజాస్వామిక అందరి బహుజన తెలంగాణను శ్రీకారం చుట్టబోతున్నారని కేసీఆర్ మీద ప్రజలకు విశ్వాసం లేదని బూటకపు హామీలు ఎన్ని చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఒకవైపు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రజలకు చేసింది ఏమీ లేదని,ప్రస్తుతం పాలిస్తున్న బిజెపి ఏం చేస్తుందని గుర్తు చేశారు.కావున ఈసారి బహుజన రాజ్యాన్ని కోరుకుంటున్నారని,బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన రాజ్యాధికార యాత్ర ద్వారా 41,648 కిలో మీటర్ల, 3,886 గ్రామలు తిరిగి ప్రజల కష్టాలు కన్నీళ్లను చూసి అనగారిన వర్గాల పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడని తెలియజేశారు.ఈసారి హుజుర్ నగర్ నుండి బహుజన సమాజ్ పార్టీని అసెంబ్లీకి పంపించి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర మైనార్టీ కో ఆర్డినేటర్ అమరవరపు అబ్రహం, నియోజకవర్గ ఇంచార్జి కొండమిది నర్సింహా రావు,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెదపంగ ఉపేందర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి,పట్టణ అధ్యక్షులు కర్రీ సతీష్ రెడ్డి, మండల అధ్యక్షులు తకెళ్ళ నాగార్జున,అమరవరపు వెంకటేశ్వర్లు,మెరుగు మట్టపల్లి,గడ్డం శ్రీదేవి,నాగుల్ బీ తదితరులు పాల్గొన్నారు.



# చెక్ పోస్ట్ ల వద్ద అధికారుల అప్రమత్తంగా ఉండాలి

**సిపి చౌహన్ • గూడూరు చెక్ పోస్ట్ సందర్శించిన సిపి**

**భువనగిరి విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్ట్ ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహన్ ఐపిఎస్ తెలిపారు. భువనగిరి గూడూరు టోల్గేట్ వద్ద ఉన్న చెక్ పోస్ట్ అని సందర్శించారు. ప్రతి చెక్ పోస్ట్ వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని నిషేధిత ఉత్పత్తుల అక్రమ రవాణా డబ్బులు మద్యం రవాణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,అనుమానితుల పై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకి సూచించారు.



# పెద్దమడూర్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పల్లె పల్లె కు ఝాన్సమ్మ

**దేవరుప్పుల విశాల భారతి:** దేవరుప్పుల మండలం, పెద్ద మడూర్ గ్రామంలో 'గడప గడపకు కాంగ్రెస్‌పల్లె పల్లె ఝాన్సమ్మ' కార్యక్రమంలో భాగంగా గ్రామంలో డప్పుచప్పుల్లతో,మహిళలు మంగళ హారతులతో,కోలాట ఆటపాటలతో ఎదురేగి 'కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి'కి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో వెలసిన దుర్గామాత మండపంలో ప్రతేక పూజలు నిర్వహించిన అనంతరం ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ భారతీయ పౌరసత్వం నాకు రానందున మా కోడలు యశస్విని పాలకుర్తి నియోజకవర్గం నుండి పోటీ చేస్తుందని,మమ్మల్ని ఆశీర్వదించాలని,మేము ఎప్పుడూ మీకు అండగా ఉంటామని,చాలా మంది ఇక్కడి నుండి అమెరికాకు వెళతారని,కానీ మేము అమెరికా నుండి మీ కోసం వచ్చామని,ఎమ్మెల్యేగా గెలిపించిన తర్వాత పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని అన్నారు.

# గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం

## ప్రతీపల్లెలో జీవన్ రెడ్డికి జన నీరాజనం

**ఆర్మూర్, విశాలభారతి:** ఆర్మూరు నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలు కాపాడటానికి అవసరమైతే తన ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. మాక్లూర్ మండలంలోని వేణు కిసాన్, గంగర మంద,వెంకటాపూర్, వల్లభాపూర్, మెట్ పల్లి, మాందాపూర్, ధర్మోరా తదితర గ్రామాల్లో శనివారం జీవన్ రెడ్డి పెద్ద ఎత్తున 'ప్రజా ఆశీర్వాద యాత్ర' నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ గ్రామంలో ఆయన ఇంటింటికి వెళ్లి మళ్లీ బీఆర్ఎస్ ను గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేశారు.అన్ని గ్రామాల్లో ఆయనకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మేళ తాళాలతో ప్రజలు మంగళం హారతులు పట్టారు. మహిళలు బోనాలతో, యువకులు బైక్ ర్యాలీలతో సందడి చేస్తూ తమ అభిమాన నేతను అక్కున చేర్చుకున్నారు. జై జీవనన్న, జై కేసీఆర్ నినాదాలతో ప్రతీ గ్రామం మారుమోగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరిగిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలూ తనకు ఆత్మబంధువులేనన్నారు. ఆర్మూర్ నియోజకవర్గానికి అభివృద్దే ముద్దు.. అరాచకం వద్దు.

**నా బలం ఆర్మూర్ జనం. సకల జనులూ నా ఆత్మబంధువులే.**

నా జీవితం ప్రజాసేవకే అంకితం. నా పదేళ్ల శ్రమను



గుర్తించి మళ్లీ దీవించండి. అభివృద్ధి, సంక్షేమమే నా ప్రచారాస్త్రాలు.నా పై పోటీకి దసరా వేషగాళ్ళు, సంక్రాంతి గంగిరెద్దులు పోటీకి వస్తాయనుకుంటే ప్రజల మధ్య చిచ్చు పెట్టే కమ్యునల్ , క్రిమినల్ గాళ్ళు వచ్చారు. మీరు నేరగాళ్ల మాయలో పడకండి. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాపైనే దుర్భాషలా?. అలాంటి నేరగాళ్లను నమ్మితే ఆర్మూర్ ప్రజలు ఆగమైతరు. ఓటు ఆయుధంతో అరాచక శక్తుల ఆట కట్టించండి. కాంగ్రెస్, బీజేపీలు నీతి, నియమం లేని పార్టీలు. ఆ పార్టీలను ఆదరిస్తే అడుక్కుతినాల్సిందే. ఆర్మూరు అభివృద్ధితో కాంగ్రెస్, బీజేపీలకు ఏమైనా సంబంధం ఉందా?. ఒక్క రోజైనా మీ మంచి చెడులకు వచ్చారా?.తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శరణ్యం. మూడోసారీ బీఆర్ఎస్ దే విజయం.కాంగ్రెస్, బీజేపీలకు సింగిల్ డీజిట్ కూడా దాటే నాకు మళ్లీ గెలుపునందించండి అని జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు వంటి అనేక వర్గాలకు చెందిన వారికి రూ.2,016, వికలాంగులకు రూ.4,016ల చొప్పున ఆసరా పెన్షన్లు ఇస్తున్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లిండ్లు వారి తల్లిదండ్రులకు భారం కాకూడదని కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలు పెట్టి రూ.1,00,116ల చొప్పున ఇస్తూ ఇప్పటికే పది లక్షల మందికి పైగా ఆడపిల్లల పెండ్లిండ్లు జరిపిచ్చిన చరిత్ర కేసీఆర్ ది. రైతుబంధు పథకం ద్వారా ఏడాదికి ఎకరానికి రూ.10,000ల చొప్పున పెట్టుబడి సాయం చేస్తూ ఇప్పటికే రూ.70వేల కోట్ల రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీళ్ళ సరఫరా జరుగుతోంది. వ్యవసాయానికి ఇరవై నాలుగంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఇలాంటివి ఇంకా ఎన్నో పథకాలు అమలు చేస్తూ సీఎం కేసీఆర్ పేద ప్రజల పక్షపాతిగా చరిత్రకెక్కారని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీదేవి టిక్కెట్ రద్దు చేయాలని బిజెపి రాష్ట్ర ఆఫీస్ ముందు ధర్నా

**బెల్లంపల్లి ఎమ్మెల్యే టిక్కెట్ కొయ్యల ఏమాజికి ఇవ్వాలి ● పార్టీ అధిష్ఠానం పునరాలోచించాలి**





**బెల్లంపల్లి, విశాలభారతి:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ అభ్యర్థి శ్రీదేవి పేరును రద్దు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యాలయం ముందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బెల్లంపల్లి నియోజకవర్గ ఇంఛార్జి కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ఆఫీస్ ప్రధాన గేట్ ముందు ధర్నా చేసి, బైఠాయించారు. అనామకురాలైన శ్రీదేవి ఎమ్మెల్యే టికెట్ రద్దు చేయాలని నినదించారు. భారతీయ జనతాపార్టీ కార్యాలయం ముందు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు అజ్మీరా శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, దూది ప్రకాష్ మాట్లాడారు. గత ఎనిమిదేళ్లుగా బిజెపి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్న కొయ్యల ఏమాజికి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకుండా, ఇటీవల పార్టీలో చేరిన శ్రీదేవికి టికెట్ ఇస్తున్నట్లు ప్రకటించడం శోచనీయం అన్నారు. నియోజక వర్గంలో బలహీనంగా ఉన్న బిజెపినీ ఏమాజి పటిష్ట స్థితిలో చేర్చి గ్రామ స్థాయిలో బలోపేతం చేశారని అన్నారు. నెల రోజుల క్రితం బిజెపిలో చేరిన శ్రీదేవికి టికెట్ ఏ ప్రాతిపదికన ఇచ్చారో పార్టీ అధిష్టానం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాయకత్వం చర్యల వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని శ్రీదేవికి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ ఎమ్మెల్యే టికెట్ కొయ్యల ఏమాజికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నెల రోజుల క్రితం బిజెపిలో చేరిన శ్రీదేవికి ప్రజలతో సంబంధాలు లేవని, అలాంటి వ్యక్తికి టిక్కెట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర నాయకులు సర్వేల ఆధారంగానే టిక్కెట్లు ఇస్తామని చెప్పి, వాటిని పక్కన పడేశారు అని తెలిపారు. బిజెపి గెలవడానికి అవకాశమున్న సీటును కాంగ్రెస్ పార్టీకి తాకట్టు పెట్టారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఇంటెలిజెన్స్ రిపోర్ట్ తెప్పించి శ్రీదేవి టిక్కెట్ రద్దు చేయాలని, కొయ్యల ఏమాజి కి టిక్కెట్ ఇవ్వాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అజ్మీరా శ్రీనివాస్, దూది ప్రకాష్, సోమన్న , ప్రభాకర్, శ్రావణ్ కుమార్, నర్సింగ్, దశరతం, దుర్గం లక్ష్మణ్, స్వామి, సుభాష్ అజ్మీరా , కోల ప్రవీణ్ కుమార్, కాలాలి కృష్ణ, గట్టు రాజయ్య, శివ లింగయ్య, బ్రహ్మానందం, ప్రభాకర్, కోట రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆరు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**కాంగ్రెస్ బూత్ కమిటీ సభ్యుల సమావేశం**

**ముఖ్యఅతిథిగా ఏఐసీసీ సెంట్రల్ అబ్జర్వర్ మోహన్ జోషి**



**బెల్లంపల్లి, విశాలభారతి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవనంలో బెల్లంపల్లి నియోజకవర్గ బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొన్న ఏఐసీసీ సెంట్రల్ అబ్జర్వర్ మోహన్ జోషి,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్లలో దిశానిర్దేశం చేశారు. ప్రజలకు అర్థం అయ్యేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజులు ప్రవేశపెట్టిన ఆరు పథకాలను అమలు చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించాలని సూచించారు.అదేవిధంగా పది సంవత్సరాలలో బీఆర్ ఎస్ పార్టీ ప్రజలను ఎలా మోసం చేస్తుందో ప్రజలకు అర్ధమయ్యే రీతిలో ప్రచారం చేయాలి,పది సంవత్సరాలలో ఉద్యోగ ప్రకటన చేయకుండా నిరుద్యోగులు గా మరిచింది. బీఆర్ ఎస్ పార్టీ డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవు,ఇలా చెప్పుకుండా పోతే ప్రజలను అన్ని విధాలుగా మోసం చేస్తూ మళ్ళీ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న బీఆర్ ఎస్ పార్టీ కి తగిన బుద్ధి చెప్పాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి ల పని చేసి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించే విధంగా కష్ట పడాలని,బూత్ కమిటీ సభ్యులు ప్రతి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఆరు సంక్షేమ పథకాలను తీసుకువెళ్లాలని దిశా నిర్దేశం చేశారు.



# అన్నపూర్ణమ్మపై వ్యాఖ్యలు చేసేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి**

**బాల్కొండ,విశాలభారతి:** ఇటీవలే బాల్కొండ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మపై మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లి కార్జున్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంత్ రెడ్డి అనే వ్యక్తిది అన్నపూర్ణమ్మని విమర్శించే స్థాయి కాదని,అతనికి ఆ హక్కు లేదని విమర్శించారు.పదవి కోసం అన్నపూర్ణమ్మ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తుందని వేముల ప్రశాంత్ రెడ్డి అంటున్నాడని, పదవి కోసం అన్నపూర్ణమ్మ ఎన్నడూ చూడలేదన్నారు.ప్రజలకు నిజాయితీ గల నాయకులు కావాలంటే వాళ్లే ఎన్నుకుంటారన్నారు. అన్నపూర్ణమ్మ ఎక్కడ గెలుస్తుందో తన పదవి ఎక్కడ పోతుందో అని వేముల ప్రశాంత్ రెడ్డి భయాందోళనకు గురవుతున్నడన్నారు. ప్రశాంత్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గాన్ని ఈ పదేళ్ళల్లో భ్రష్టుపట్టించాడని మండి పడ్డారు. బట్టాపూర్ అక్రమ క్వారీ విషయంలో ముక్కు నేలకు రాస్తాను అన్న ప్రశాంత్ రెడ్డి ఇప్పుడు ముక్కు నేలకు రాస్తాడా అని ప్రశ్నించారు. బాల్కొండ నియోజకవర్గంలోని గ్రామాల్లో గంజాయిని విచ్చలవిడిగా సరఫరా చేసి యువత జీవితాలు నాశనం చేసింది ఎవరో అని మహిళలను అడిగితే చెప్తుతారని విమర్శించారు.ఇప్పటికైనా ప్రశాంత్ రెడ్డి అన్నపూర్ణమ్మపై వ్యాఖ్యలు చేసేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్ట సంజీవ్,బిజెపి సీనియర్ నాయకులు రెంజర్ల గంగారాం,చింత ప్రవీణ్,రెంజర్ల గంగాధర్, కొత్తపల్లి అరుణ్,కుంట భూమా రెడ్డి,బిజెపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు






# కేసీఆర్ పాలనలో తెలంగాణ నెంబర్ వన్

**కాంగ్రెస్,బీజేపీ నేతలవి బేకార్ మాటలు... ● బిఆర్ఎస్ మేనిఫెస్టోని కార్యకర్తలు ప్రతి గడపకు తీసుకెళ్లాలి ● మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

**బాల్కొండ,విశాలభారతి:** కేసిఆర్ నాయకత్వంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ నేడు దేశానికే ఆదర్శమయ్యిందని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శనివారం లక్కోర గ్రామం ఏఎన్జి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డా.మధుశేఖర్, డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు డా.భాస్కర్ యాదవ్,కోట పాటి నర్సింహనాయుడు స్థానిక మండల నాయకులు,ప్రజా ప్రతినిధుల,బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పలు సూచనలు చేశారు.ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్ధిని వారు కార్యకర్తలకు వివరించారు.కారు గుర్తుకు ఓటు వేసి ప్రశాంత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం మంత్రి వేముల మాట్లాడుతూ కేసిఆర్ పాలనలో తెలంగాణ నెంబర్ వన్ అయ్యిందని, దేశానికే రోల్ మోడల్ గా నిలిచిందని అన్నారు.పదిలంగా ఉన్న తెలంగాణను తెలిసి పాడు చేసుకుంటామ ప్రజలు ఆలోచన చేయాలని కోరారు.కాంగ్రెస్, బీజేపీ నేతలవి బేకార్ మాటలనీ,వాళ్ళు ఓట్ల కోసం ఎన్ని అబద్ధాలైన చెప్తరు,ఓట్లు డబ్బుల పద్దాక మొఖం కూడా చూపించరనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.కష్ట కాలంలో ప్రజలను పట్టించుకోనివారు నేడు అదే ప్రజలను ఓట్లు అడగడానికి వస్తూ అడ్డగోలు విమర్శలు చేస్తున్నారనీ మండి పడ్డారు.ఓట్ల కోసం అబద్ధాలు చెప్తున్న వారికి ప్రజలే తగిన సమయంలో గుణపాఠం చెబుతారని అన్నారు.కర్ణాటక లో కాంగ్రెస్ కు ఓట్లు వేసిన పాపానికి రైతులు కరెంట్ లేక గోస పడుతున్నారని, తెలంగాణ రైతులు మోసపోవద్దని అక్కడి రైతులు ఇక్కడికి పెద్ద ఎత్తున ర్యాలీగా వచ్చి మరీ చెప్తున్నారని గుర్తు చేశారు.23 ఏళ్లుగా పార్టీ కోసం కేసిఆర్ ఆదేశాల ప్రకారం పనిచేస్తున్నాం కాబట్టే కేసిఆర్ కు తాను అంటే ఇష్టమన్నారు. అందుకే కేసీఆర్ దయ వల్ల అసాధ్యం అనుకున్న ఎన్నో అభివృద్ధి పనులు సాధ్యం చేసుకున్నామన్నారు.తాను ఈ ప్రాంతానికి చేస్తున్న మంచి తనకు ఎంతో ఆత్మ సంతృప్తి నిచ్చిందనీ,ప్రశాంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు అభివృద్ధి పనులు ఆగవని స్పష్టం చేశారు.నేను పుట్టిన ఈ వేల్పూర్ గడ్డ నన్ను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నదనీ,రాజకీయాల్లో ఈ స్థాయిలో ఉన్నానంటే మీరు చూపించే ప్రేమే కారణమన్నారు.మీరిచ్చే ధైర్యం చూస్తుంటే మూడో సారి భారీ మెజార్టీతో గెలుస్తా అనే ధీమా ఉన్నదనీ,ప్రజల ఆశీర్వాదం,కార్యకర్తల అండ ఉన్నన్ని రోజులు బిఆర్ఎస్ దే విజయమన్నారు. బిఆర్ఎస్ పార్టీది సూపర్,డూపర్ మేనిఫెస్టో కార్యకర్తలు ప్రతి గడపకు తీసుకెళ్లాలని చెప్పారు.ఈ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుక వెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తల పై ఉందన్నారు.ఈ మేనిఫెస్టో పేద ప్రజల సంక్షేమం కోసం పెట్టినవే అని తెలిపారు.వేల్పూర్ మండలంలో వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులు 26600 మంది ఉన్నారన్నారు.బిఅర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని,బిఅర్ఎస్ పై ప్రజలకు ఉన్న ప్రేమ అభిమానాన్ని ఓట్ల రూపంలోకి మలచాలని పిలుపునిచ్చారు. తనకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేసిన వికలాంగ కుటుంబాలకు,కుల సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తల మద్యన చిన్న చిన్న విభేదాలు ఉంటే కేసీఆర్ కోసం,తన కోసం పక్కన పెట్టు గెలుపు కోసం పనిచేయాలినీ మంత్రి వేముల విజ్ఞప్తి చేశారు.

# వేముల సమక్షంలో బిఆర్ఎస్ లో భారీ చేరికలు

**గులాబి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి వేముల**



**బాల్కొండ,విశాలభారతి:** సీఎం కేసిఆర్ జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మోర్తాడ్ మండలం శెట్పల్లి,భీమ్‌గల్ మండలం మెండోర,భీమ్‌గల్ పట్టణ కేంద్రం,బాల్కొండ,బుస్సాపూర్,నాగపూర్,కిసాన్ నగర్,వన్నెల్ బి,ఇత్వార్ పేట గ్రామాల నుండి కాంగ్రెస్,బీజేపీ లకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు,యువకులు సుమారు 850 మంది రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు.తమ మొదటి ఓటు అభివృద్ధి ప్రదాత వేములకే అంటూ యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి



**నారాయణఖేడ్, విశాలభారతి:** నెహ్రూ నగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మర్యాద పురుషోత్తముడు శ్రీరాముని దివ్య చరిత్రను సంపూర్ణం మానవాళికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి నెహ్రూ నగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా హరి భజన, సప్త కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఇమ్మడి రాజు, పట్నం నగరేశం, పట్నం మాణిక్,ఇమ్మడి శ్రీశైలం, బుర్నపురం కిష్టయ్య, బుగుడాల రాములు పాల్గొన్నారు.

# బహుజన్ ముక్తి పార్టీతోనే తెలంగాణ విముక్తి

### దస్ రామ్



**నారాయణఖేడ్,విశాలభారతి:** సంగారెడ్డి జిల్లాలో బహుజన్ ముక్తి పార్టీ సమావేశంలో బహుజన్ ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు ముఖ్య అతిథిగా దాస్ రామ్ నాయక్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన్ ముక్తి పార్టీ సంగారెడ్డి జిల్లాలో నలుగురు అభ్యర్థుల్ని బలపరచాలని కోరడం జరిగింది. సంగారెడ్డి జిల్లా నుండి హరికృష్ణ మన్నె జహీరాబాద్ నుండి చందు మార్షల్ .నారాయణఖేడ్ నుండి ప్రకాష్ రాథోడ్ . అందోల్ నియోజకవర్గం నుండి గుమ్మడి లక్ష్మణ్ బలపరచాలని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యమే రాష్ట్ర వెనుకబాటు తనానికి కారణం అని అన్నారు. గత 7 దశాబ్దాలుగా ఇక్కడి ప్రజలు కాంగ్రెస్, BRS లకు అధికారం ఇస్తున్నా, ఇక్కడి నాయకులు మాత్రం సంగారెడ్డి జిల్లా ప్రాంతానికి విద్య, వైద్యం ఉపాధి, రవాణా సౌకర్యం లాంటి మౌలిక వసతుల్ని కల్పించలేకపోయారు అని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం ని చేసిన ఘనత సంగారెడ్డి కి ఉన్నది గానీ ఆ డిప్యూటీ సీఎం జిల్లాకు ఏం చేసారో వివరించాలని అన్నారు. ఈ నియోజకవర్గాల్లో ఉన్న ఏ నాయకుడు ఈ ప్రాంత అభివృద్ధి కొరకు ఏం చేసారో వివరించాలి అని ప్రశ్నించారు. సింగూర్ నీళ్లను అక్రమంగా తరలించుకు పోతున్నా నోరు మెదపని సన్యాసులు అందోల్ నాయకులు అని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మార్చాలి అన్న సీఎం వ్యాఖ్యలను సమర్థించినందుకు సిగ్గుండాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు, దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధుల, లెక్కలు చెప్పాల్సిన బాధ్యత తెరాస నాయకులదే అని వివరించారు. కేజీ టు పీజీ ఏమైంది? భూమిలేని పేదలకు 3ఎకరాల భూమి ఏమైంది ప్రశ్నించారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు ఈ అభ్యర్థుల్ని దీవించి,ఆశీర్వదిస్తే జిల్లాల్లో ఉన్న నియోజకవరర్గాలన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారు అని అన్నారు . దళితబంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు పేర్లతో ప్రజల్ని తీవ్రంగా మోసం చేస్తున్న పార్టీని ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగును తీవ్రంగా మోసగించి,విద్యార్థుల ఆత్మ బలిధానాలకు కారణమైన BRS మరియు కాంగ్రెస్ పార్టీలను భూస్థాపితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అంసోల్ లక్ష్మణ్ .రాష్ట్రీయ ముస్లిం మోర్చా జాతీయ అధ్యక్షులు సయ్యద్ మక్సూద్ అహ్మద్ , భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర నాయకులు వలిగి ప్రభాకర్ . BMP సంగారెడ్డి జిల్లా నాయకులు అడ్వకేట్ దండు నారాయణ , BMP సంగారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి హరికృష్ణ మన్నె , నారాయణఖేడ్ అభ్యర్థి ప్రకాష్ రాథోడ్ .అందోల్ అభ్యర్థి గుమ్మడి లక్ష్మణ్ నరసింహ పాల్గొన్నారు

# బిజెపి అధికారంలోకి వస్తే బీసీ నాయకుడు ముఖ్యమంత్రి

## బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ



**బాల్కొండ,విశాలభారతి:** బిజెపి అధికారంలోకి వస్తే బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరేయడమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో మెండోరా మండలం దూదిగాం,చాకిర్యాల్ గ్రామాలలో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలేటి అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన ప్రతి పనిలో అవినీతి,అక్రమాలు జరిగాయాన్నారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రతి అభివృద్ధి పనిలో కమిషన్లు తీసుకున్నాడని ఆరోపించారు.దూదిగాం, చాకిర్యాల్ గ్రామస్థులు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం మంత్రి దగ్గరకు సంతకాల కోసం వెళ్తే మీరు మా పార్టీ కార్యకర్తలు కాదు,ఇతర పార్టీ కార్యకర్తలకు నేను సంతకం పెట్టా అని వాళ్ళు ఇచ్చిన ఫైల్స్ ని విసిరిగొట్టడం అతని అహంకారానికి నిదర్శనం అన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మీద ప్రజలకు విశ్వాసం లేదని విమర్శించారు.మిషన్ భగీరథ పేరుతో సుమారు 40,000 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కేసిఆర్ దుర్వినియోగం చేసారని మండిపడ్డారు.



దేశంలోని ప్రతీ గ్రామంలో వీధిదీపాలు,డ్రైనేజీలు, డంపింగ్ యార్డ్స్,వైకుంఠదామాలకు నిధులు కేంద్రం నుంచి వస్తున్నాయని ప్రజలకు,మహిళలకు తెలియజేసారు. బాల్కొండ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పథకాలైన కేవలం బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలకే ఇచ్చుకున్నారు కాని సామాన్య ప్రజలకు ఎవ్వరికి కూడా ప్రభుత్వ ఫలాలు అందకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒక్క కిలో కూడా తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు.బిజెపి మేనిఫెస్టో బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకంటే ధీటుగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీకి మద్దతు తెలిపి కమలం గుర్తుకు ఓటు వేయాలనీ కోరారు.బిజెపి ప్రభుత్వం వస్తే రాష్ట్రంలో రామరాజ్యం వస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్,మండల అధ్యక్షుడు నడిపి సాయన్న,ముప్కాల్ ఎంపీటీసీ సభ్యురాలు పద్మ,రాజేష్, అజయ్ బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వాన్ని బలపరచండి

## బిజెపి బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అమురాజుల శ్రీదేవి



**బెల్లంపల్లి,విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలో ఉందని రాబోవు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోకి అధికారంలోకి రాబోతుందని మోడీ నాయకత్వాన్ని ప్రజలందరూ బలపరచాలని బిజెపి బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి ఆమ్రాజుల శ్రీదేవి అన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని ఒకటో వార్డు కన్నాలబస్తీ,మధునన్న నగర్ సంబంధించిన సబ్బని కమల, దండబోయిన పూర్ణిమ,సబ్బని మల్లేష్ ల ఆధ్వర్యంలో 100 మంది మహిళలు భారతీయ జనతా పార్టీలో చేరారు సందర్భంగా శ్రీదేవి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు రాబోవు ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజకవర్గం లో మహిళనైన నన్ను ప్రజలందరూ గెలిపించాలని గతంలో ఎమ్మెల్యేగా నిజాయితీగా పనిచేసిన అనుభవం నాకు ఉందని ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో బిజెపి బెల్లంపల్లి జాయింట్ కన్వీనర్ రాజు లాల్ యాదవ్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పుల్లగం తిరుపతి,బిజెపి బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి గాండ్ల మహేష్,మాజీ కౌన్సిలర్ మల్లేష్ స్థానిక మహిళలు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు వేముల భాస్కర్,వేముల రాజేందర్ తో పాటు సుమారు 30 మంది కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని,ముత్యాల సునీల్ కుమార్ ని ఎమ్మెల్యేగా గెలిపించు కోవాలను దృడ నిశ్చయంతో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ గెలుపులో తాము కూడ భాగస్వామ్యం కావలనుకొని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేజే నర్సయ్య,నాగేంద్ర, వాక మహేశ్,సురేష్ తదతరులు పాల్గొన్నారు.

# నవంబర్ 18 నుండి లింబాద్రి గుట్ట బ్రహ్మోత్సవాలు

**బాల్కొండ,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన భీమ్‌గల్ మండలంలోని లింబాద్రి గుట్ట.ఈ గుట్టపై శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి.స్వామి వారి బ్రహ్మోత్సవాలు నవంబర్ 18వ తేది నుండి 28వ తేదీ వరకు జరుగుతాయని లింబాద్రి గుట్ట ఆలయ ధర్మకర్త నంబి లాంబాద్రి ప్రకటనలో తెలిపారు. నవంబర్ 18 అనగా శనివారం స్వామి వారు గ్రామాలయం నుండి కొండపై చేరుకుట్టారు దింతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. 19న దీపారాధన,రక్షా బంధనము,20న నృసింహ ఏకాక్షరిహవనము,21న శ్రీవారి కళ్యాణం ఎదురుకోలు,22న శ్రీవారి కళ్యాణము, 23న గీతాహవనము గరుడసేవ,24న తులసీ వివాహము,కొండ ప్రదక్షిణము, 25న డోలారోహణము,26న జాతర, రథోత్సవము,27న ఉదయాత్పూర్వము శేషహోమము ,28న ఉద్వాసన బలిప్రదానము,కొండబలి,పుష్కరిణిపై డోలోత్సవం,దింతో స్వామివారు గుట్ట పైనుండి మండల కేంద్రంలోని పాత అంగడిబజారులో గల శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి గ్రామ ఆలయానికి చేరుకోవడంతో ఉత్సవాలకు ముంగిపు ఉంటుంది.






# ముఖ్య కార్యకర్తల సమావేశానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

**సైదాపూర్,విశాలభారతి:** మండల కేంద్రంలో జరిగే ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి సోమరం గర్రపల్లి బూడిద పల్లి వెన్నంపల్లి ఎగ్లాస్పూర్ లస్మన్న పల్లి ఆరెపల్లి గ్రామాల నుండి భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంతంగి రవీందర్ మాట్లాడుతూ ఈసారి దొరల పాలనకు చరమగీతం పాడాలని హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీ ముద్దుబిడ్డ పొన్నం ప్రభాకర్ గారి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మిస బీరయ్య సీనియర్ నాయకులు వీరగోని కనుకయ్య గుర్రం రామస్వామి పెరుమాండ్ల దామోదర్ దసరాపు సదానందం వీరగోని శంకర్ అనగోని రవీందర్ డాక్టర్ రమేష్ వీరగోని గోపాల్ శ్రీనివాస్ చెరుకు అంజయ్య పసికి రాజిరెడ్డి వీరగోని రమేష్ కాశపాక అనిల్ వీరగోని రమేష్ అనగోని వెంకటేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ హక్కుల దండోరా అత్యవసర సమావేశం



**బెల్లంపల్లి, విశాలభారతి:** ఉస్మానియా యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ లో నిర్వహించిన మాదిగ హక్కుల దండోరా అత్యవసర సమావేశంలో మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ మరియు రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు పిడింపబడుతున్నారు. ఆధిపత్యా వర్గాల కింద బానిసలుగా మగ్గుతున్నారు ఎన్నికలు వచ్చినప్పుడల్లా కొన్ని రాజకీయ పార్టీలు మాదిగలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ తర్వాత వారిని కనీసం పలకరించకుండా మొహం చాటేసే రాజకీయ పార్టీలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి కావున మన జనాభా ఎంతో మన వాటా అంత అనే నినాదంతో మన హక్కులను మనం సాధించుకునే దిశగా మన ఓటు మనమే వేసుకుని మనలో ఒకడిని మన నాయకుడిని ఎన్నుకునే విధంగా ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోవాలి . వడ్డించే వాడు మన వాడు అయితే ఏ మూలన కూర్చున్న మనకు దక్కాల్సిన దక్కుతుందని నానుడి ఏ విధంగా అయితే ఉందో పదవిలో మనవాడు ఉంటే మన జాతికి ఎంతో ఉపయోగపడుతుంది. కాబట్టి ఆలోచించి నిర్ణయం తీసుకొని ఓటు అనే ఆయుధాన్ని వాడాలి. రాష్ట్రంలో ప్రస్తుతం రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతూ ఉన్నాయి కల్లబొల్లి మాటలు అన్నీ చెప్పి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారు కాబట్టి మన జాతికి ఎవరితో అభివృద్ధి మార్గం, రాజకీయ అభివృద్ధి ఉంటుందో వారి పక్షాన మనం తోడుండాలి ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల శ్యామ్ మాదిగ , రాష్ట్ర అధికార ప్రతినిధి సగ్గి ప్రకాశ్ మాదిగ , గంగారపు రమేష్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి, కాంపల్లి రాజం మాదిగ రాష్ట్ర కార్యదర్శి , వరికిల్ల రాజయ్య మాదిగ రాష్ట్ర కార్యదర్శి ,కాలేశ్వరం సాల్మన్ మాదిగ(ప్రధాన కార్యదర్శి ). వడ్డేపల్లి శ్రీనివాస్ మాదిగ(రాష్ట్ర కార్యదర్శి ).దొడ్డ రాజేంద్రప్రసాద్ మాదిగ(హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి )చిలుక కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రేణికుంట్ల కుమార్ మాదిగ రాజేశం మాదిగ జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి, ఆసంపల్లి శ్రీనివాస్ మాదిగ చెన్నూరు నియోజకవర్గం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకి దిక్సూచి ముఖ్యమంత్రి కేసీఆర్

## రోడ్ షోలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి, గుత్తా అమిత్ రెడ్డి

**చిట్యాల, విశాలభారతి:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గ ఎన్నికలు ప్రతిసారి ప్రత్యేకతను సంతరించుకుంటాయి. ముఖ్యంగా నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య తీవ్ర పోటీ ఉంటుంది. చిట్యాల పట్టణ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బారీ రోడ్ షో లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయం నుండి కనకదుర్గ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఎన్నికలు అహంకారానికి, అభివృద్ధికి,ప్రశాంతతకు రౌడీ ఇజానికి మధ్యన ఈ పోరు జరుగుతుందన్నారు. అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు దళిత బంధు రైతు బీమా పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందని గత 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో చేయని అభివృద్ధి కెసిఆర్ నాయకత్వంలో 9సంవత్సరాలలో రెట్టింపు అభివృద్ధి జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ దూర దృష్టితో భావితరాలకు బంగారు బాట వేసే దిశగా ప్రయత్నం చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని అలాగే నకిరేకల్ గడ్డపై కచ్చితంగా గులాబీ జెండా ఎగురుతుందని దీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి గడపగడపకు తీసుకెళ్లి కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. అభివృద్ధిని చూసి ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి పీఠం కోసం కొట్లాడుకుంటున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కళ అని అన్నారు. బిజెపి పార్టీకి అభ్యర్థులు దొరికే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.



గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చేరుతున్నాయని నియోజకవర్గం,పట్టణం మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్ పై మాటలతో విరుచుకుపడ్డారు. పూటకో పార్టీ మార్చే వారు ఎన్ని ట్రిక్కులు చేసిన లింగయ్య గెలుపును ఆపలేరు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకలు చెరుకు సుధాకర్,మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి,బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, జిట్ట చంద్రకాంత్, నాయకులు ఆవుల ఐలయ్య, కొలను వెంకటేష్ గౌడ్, కల్లూరి మల్లారెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, వివిధ హోదాల లో ఉన్న నాయకులు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడిగా ఠాకూర్ సాయి తెజెశ్వర్ సింగ్

## నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట నర్సింగ్ రావు

**చిగురుమామిడి,విశాలభారతి:** నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్ యుఐ) మండల అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన ఠాకూర్ సాయి తెజెశ్వర్ సింగ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట నర్సింగ్ రావు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఠాకూర్ సాయి తెజెశ్వర్ సింగ్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు.మండల అధ్యక్షుడిగా ఠాకూర్ సాయి తెజెశ్వర్ సింగ్ నీ మొఖం పట్ల యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు.

